8201

ఋష్టవాణి

ఏకాంతవేళ ఏకాకం ఎప్పటికీ శమించదు. అది ప్రేమ చేసే శమ ప్తుంది. ఇది సనాతన ధర్మం.

ఇష్టాలనే (ఇంద్రియములనే) పెంచుతూ, వాటివెంటే మనుష్యు లెట్టుకున్నవాళ్ళే విచ్చిపోయిన్ను గ్రామాన్ని వచ్చిన ముందుకుపోయున్ల ప్పుడప్పు రాకుండాపోయింది.

'నా ప్రియం, నా బిడ్డ' అని మూర్ఖుడు అరిచినట్లు. [illegible] చేసే : ఇంత శత్రు [illegible] ? [illegible] ?

[illegible]

[illegible]

[illegible] గొప్పవాడు.

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

మూర్ఖుడితో చెలిమిచేయడానికంటే ఒంటరిగా ఉండటం మేలు. పాపం చెయ్యకుండా ఒంటరిగా ఉండి, అరణ్యంలో మాతంగజాతి ఏనుగు ఏ బాదరబందీ లేకుండా ఉన్నట్టు ఉండాలి.

ఫోన్ : 4406 టెలిగ్రామ్: హిందీసంఘ

సంచిక 9 సంపుటి 3

ప్రవంతి

సాహిత్య మాసపత్రిక

డిసెంబరు 1956

*

సంపాదకులు

వేమూరి ఆంజనేయశర్మ

సి. నారాయణరెడ్డి

*

హైద్రాబాదు హిందీ ప్రచార సంఘము

327, రెసిడెన్సీ రోడ్డు — హైద్రాబాదు.

సంవత్సర చందా రు. 3-0-0

విడిప్రతి రు. 0-4-0

Recommended for use in all the public libraries and school libraries by the Director of Public Libraries, Andhra State, Madras, vide Proceedings Dis. No. 30/55 dated 6th January 1955.

ఈ సంచికలో

సంపాదకీయం :

ఉస్మానియా విశ్వ విద్యాలయము-హిందీ

ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని కేంద్ర ప్రభుత్వం తన అధీనంలోనికి తీసుకొని, దానిని హిందీ విశ్వవిద్యాలయంగా మార్చే ప్రయత్నాన్ని విరమించు కొన్నదని యావత్తు తెలంగాణా ప్రజలు విశ్వసించినారు. కాని ఆంధ్రప్రదేశ్ అవతరణోత్సవ సంవత్సరంలో పండిత్ జవహర్‌లాల్‌గారు తిరిగి ఆ ప్రయత్నానికి ప్రాణ ప్రతిష్ఠచేసినారు. వారు తమ ఉపన్యాసంలో ఈ విశ్వవిద్యాలయాన్ని కేంద్ర ప్రభుత్వం తప్పక తన అధీనంలోనికి తీసుకొనగలదని స్పష్టపరచినారు. నిన్న మొన్ననే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని కేంద్రం తీసుకొనగూడదనీ- హిందీ విశ్వవిద్యాలయాన్ని స్థాపించదలచు కొంటే తగిన వసతిని ఆంధ్ర ప్రభుత్వం చూపించగలదనీ పత్రికా విలేఖరుల గోష్ఠిలో తెలియజేసినారు. దీనిని బట్టి చూస్తే విశ్వవిద్యాలయ సమస్య ఇంకా ఆలోచనలోనే ఉన్నట్లు బోధపడుతున్నది.

అసలీ విశ్వవిద్యాలయ గాథ ఒక పెద్ద చరిత్రగా తయారయినది. ఉర్దూ మాధ్యమం ద్వారా ఉన్నత విద్యను నేర్పించి, హైదరాబాదురాష్ట్రాన్ని ఉర్దూమయం చేయుటకుగాను ఈ విశ్వవిద్యాలయం ప్రారంభించబడింది. ప్రజల భాష మీద దాడి చేయడానికి అప్రత్యక్షంగానూ, ప్రత్యక్షంగానూ ఈ విశ్వవిద్యాలయం మొదటినుండి తోడ్పడుతూ వచ్చింది. పోలీసుచర్య తరువాత ఈ విశ్వవిద్యాలయ చరిత్రలో కొంత మార్పు వచ్చినా విశ్వవిద్యాలయాన్ని నడిపించడంలో కొన్ని ప్రతీపశక్తులకు మొదటి నుండి ఏర్పడిన స్థానం మార్పుచెందలేదు. ఆ శక్తుల ప్రభావం కొంత తగ్గినా అవి పూర్తిగా నశించిపోలేదు.

ఆ శక్తులే - హైదరాబాదు ప్రజలకు గానీ, హైదరాబాదులోని ప్రముఖ నాయకులకు గానీ తెలియకుండా కేంద్ర ప్రభుత్వంతో రాజీచేసుకొని ఉర్దూ మాధ్యమాన్ని హిందీ మాధ్యమం క్రిందకు మార్చివేయడానికి ఎత్తువేసినవి. కేంద్ర ప్రభుత్వంవారి అంగీకారాన్ని సంపాదించడంలో ఆ శక్తులు జయంపొందినవి. ఈ నిర్ణయం పత్రికలలో ప్రచురింపబడడంతోనే హైదరాబాదు ప్రజలు తమ తీవ్రమైన అసమ్మతిని తెలియజేసినారు. మంత్రివర్గంలో గానీ, శాసన సభ్యులలో గానీ, ప్రజలలో గానీ ఈ నిర్ణయానికి అనుకూలభావం లేనేలేదు. అయినా కేంద్రప్రభుత్వం ఎందువల్లనో తన ఉద్దేశ్యాన్ని మార్చుకొనడంలేదు.

దక్షిణదేశంలో హిందీ విశ్వవిద్యాలయం అవసరమా అనే విషయాన్ని గురించి గూడా కొంత ఆలోచించడం అవసరం. దక్షిణదేశంలో హిందీ ప్రచారం

1918 నుంచి జరుగుతూనే ఉన్నది. వేలకొలది విద్యార్థులు హిందీ పరీక్షలకు హాజరవుతున్నారు. ఒక్క ఆంధ్ర విశ్వవిద్యాలయంలో తప్ప మిగతా విశ్వవిద్యాలయాలలో హిందీలో యం. ఏ. పరీక్ష గూడా నడుపబడుతున్నది. ప్రభుత్వ పాఠశాలలన్నింటిలో హిందీ రెండవభాషగా నిర్బంధంగా కొన్నిచోట్లనూ, ఐచ్ఛికంగా కొన్నిచోట్లనూ నేర్పబడుతున్నది. హిందీ అంతర్ప్రాంతీయ వ్యవహారనిర్వహణకు మాత్రమే ఉపయోగపడుతుంది గాని, ఇదివరలో ఇంగ్లీషు ఉన్నటువంటి స్థానాన్ని ఆక్రమించలేదు. అలా ఆక్రమించడం ఉచితంకాదు గూడాను. అట్టిస్థితిలో హిందీ విశ్వవిద్యాలయం దక్షిణదేశంలో ఏవిధంగా ఉపయోగపడుతుందో అర్థంకావడంలేదు. దక్షిణదేశంలో నివసించే హిందీవారికి కొన్ని కళాశాలలను ప్రత్యేకించవచ్చును. లేదా ఉన్న కళాశాలల్లో కొన్ని తరగతులను ప్రారంభించవచ్చును. దక్షిణదేశపు భాషలు మాట్లాడేవారు ఎవరైనా అంత ఉత్సాహాన్ని చూపిస్తే వారినిగూడా ఆ హిందీ తరగతుల్లో చేర్చవచ్చును. అసలే హిందీ మీద సందేహాన్ని వ్యక్తపరుస్తున్న ఈ రోజుల్లో ఇటువంటి ఉపయోగం లేని ప్రణాళికలను రూపొందించడం వలన హిందీ ప్రచారోద్యమానికి హాని కలుగుతుందేగాని లాభం చేకూరదు. పురుషోత్తమ దాసు టండన్ గారి యాజమాన్యమున హైదరాబాదులో జరిగిన హిందీ సాహిత్య సమ్మేళనంలో హిందీ విశ్వవిద్యాలయం స్థాపించబడవలెననీ, ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని హిందీ విశ్వవిద్యాలయంగా రూపొందించవలెననీ ఒక తీర్మానం అంగీకరించబడినది. అనాటి నుంచి తీవ్రమైన కృషిచేసి, హిందీవారూ, ఉర్దూవారూ చేతులు కలిపి, కేంద్రప్రభుత్వానికి నచ్చచెప్పి ఇటువంటి నిర్ణయాన్ని చేయించినారు. భాషాప్రయుక్తరాష్ట్ర నిర్మాణం జరిగి ప్రాంతీయ భాషల వికాసానికి తోడ్పడవలసిన సమయంలో - ఆ ప్రయత్నానికి భంగం కలిగే పనులను కేంద్ర ప్రభుత్వం చేయదని విశ్వసిస్తున్నాము. హిందీ మాధ్యమం ద్వారా విశ్వవిద్యాలయాన్ని నడిపించడం వలన హిందీ ప్రచారానికి ఏటువంటి సౌకర్యం చేకూరదు; సరి గదా, ప్రజలలో హిందీ మీదల సందేహాలే ఎక్కువ కాగలవు. ఆంధ్రులు హిందీకి వ్యతిరేకులు కారు. వారు ఉత్సాహంతో హిందీని నేర్చుకొంటున్నారు. హిందీ అంతర్ప్రాంతీయభాష అనే సత్యాన్ని వారు గమనించియే ఉన్నారు. కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు హిందీ వ్యాప్తికి అనేక విధాలుగా తోడ్పడవచ్చును. హిందీ వ్యాప్తికై ఏర్పడిన సంస్థలు ప్రభుత్వానికి చేదోడువాదోడుగా నుండగలవు. ఆ సంస్థలతో సహకరించి, తమ ఆధీనంలో నున్న పాఠశాలలలో, కళాశాలలలో హిందీకి ఉచితమైన స్థానాన్ని కల్పించి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు హిందీ వ్యాప్తికి తోడ్పడగలవనీ, హిందీ విశ్వవిద్యాలయాలను దక్షిణదేశంలో స్థాపించే ప్రయత్నాన్ని విరమించుకొని ప్రజల మన్ననల బడయగలవనీ విశ్వసిస్తున్నాము.

అనువాద వినోదము

—శ్రీ గిడుగు వేంకట సీతాపతి

అంచిమునఁ బేరి శైలంబనయాత్రను —మనుచరిత్ర

అంతం ప్రాప్య హిమాద్రిరాజతనయా పక్షేజ మధ్యం పిబన్
తైలోరసమ మధ్యదాలంగనా దిస్పృష్టమ ప్రాప్తయే
మందాగ్రేణ ప్రవస్థితే మణిగిరాణ్యారాం స్పృశన్ సత్వరం
యో గస్త్యోరి మృణాళీదేయ మిరిచం నాగాస్య మద్యార్థయే.

ఇంచియ విస్మయంబి —మనుచరిత్ర

సంధ్యానం రవి మానవేంద్ర : కియన్మిత్రోపిసన్ ప్రార్థయేః
పిరాంతే మిమార్పితం యమునతిథిః సిద్ధాన్ హారాంశినే :
ప్రాక్ దత్తం యేన పథా గతోఽసి సమ తన్మార్గం న జానాసి కిమ్?
నూనం ప్రతిపత్తి సిద్ధ్యమం హి కిముదాం వ్యర్థం ద్విధా హేంయాః

త్రైపుర మహాం భేరింగు సారసలోచనయుక్తు —మనుచరిత్ర

యత్ర ప్రాంతమహాభేరిపనసాః వితత్య గోష్ఠీష్విరాః
సాక్షాత్ సారసలోచనాః యది పర ప్రత్యేకగత్వే భవాత్ :
నూనం తత్ప్రసభంగి రారినమతి స్థిరాం నిమంజాంబరే
వ్యష్ట్వా మానవతీంప రత్నకయమం ప్రాగిప్సుమార్గాంతితమ్.

నానాసూన వితాన వాసనల. —మనుచరిత్ర

నానాసూనవితాన గంధనివయం సానంద మాఘ్రాయ కిం
మాం నాసిక్రమితి షట్పదో యమితి సా తప్త్వా తపః వాంఛితా
శ్రీనాసాకృతిధారిణీ సుమనసాం సౌరభ్య సంవాసినీ
బద్ధ్వా తీక్షణమాలికా మమురీ పుంజాన్ స్వపార్శ్వద్వయే.

తలఁ బక్షచ్ఛటల్ గ్రుచ్చి దాచుకొను —ఆముక్తమాల్యద

పక్షచ్ఛటాంతర నిగుప్తశీర్షపరితం కేదార కుల్యాంతికే
సుప్రాయోగి సమేత హంస నివహం దృష్ట్వా లవా రక్షకే
స్నాత బ్రాహ్మణ పిండితాంబర మితి భ్రాంత్యా తదాప్తుం గతే
ప్రోక్తినాః విహగా స్తపవ జహుః కేదారగోపాంగనాః.

వనజాతాక్షుఁడ వేయు సాయకములన్ - దాటువు

నాహం బిభేమి శోకం స్మరవిశిఖశతైః ప్రాపితం చిత్తఖేదం
నాహం బిభేమి దోషం స్థిరతర మవనా యావనోద్రేకవేగాత్
ప్రాణత్రాణాన్న భయముదయనం చే బ్రిహీణాన్న శక్తిః
మేఘాత్రాస్త్రాధికాత్ ... మోహితస్త్రాధికాసాః



కథానిక :

తిరునాళ్ళు

—శ్రీ చలసాని ప్రసాదరావు

పిండారబోసినట్లున్న పౌర్ణమినాటి పిండివెన్నెలలో స్పష్టంగా కనిపిస్తూ, ఎత్తు పల్లాలతో మెలికలు తిరుగుతూ గుట్టల చాటున మాయమవుతున్న ఆ కంకర రోడ్డు మీదుగా యాత్రీకులబళ్ళు బారులుదీరి మహాప్రవాహంలా సాగిపోతున్నాయి.

బళ్ళను లాగుతూ బరువుగా అడుగులువేస్తున్న ఎడ్లడెక్కల చప్పుడు, గాలికి రాలిపడుతున్న ఎండుటాకుల గలగల ధ్వనులు మినహా అంతా నిశ్శబ్దం. బళ్ళలోని యాత్రీకులంతా గాఢ నిద్రలో ఉన్నారు. బళ్ళను తోలుతున్నవాళ్ళుకూడా పగ్గాలు వదిలివేసి తొట్టెలో కూర్చునే కునికిపాట్లు పడుతున్నారు. రెండురోజుల నుండీ విరామంలేకుండా ఆపోసినే బళ్ళను లాక్కొస్తున్న ఎద్దులు తోలేవాళ్ళ అవసరం లేకుండానే బండ్లను గమ్యస్థానం వేపుగా ఈడ్చుకు పోతున్నాయి.

పగలల్లా మండుటెండలో పడిన బాధను చల్లగాలుల స్పర్శకు మరచిపోతూ ఉత్సాహంగా నడుస్తున్నాయి పశువులు. బళ్ళలో సగానికి సగం సరుకుల బళ్ళు. తిరునాళ్ళతో పాటే సంతకూడా రెండు రోజులపాటు పెద్దయెత్తున జరుగుతుంది. లక్షల ఖరీదుచేసే సరుకులు అమ్మకానికి వస్తాయి. వచ్చేటప్పుడు యీ సరుకుల బళ్ళలో దాదాపు అన్నీ ఖాళీగా తిరిగి వచ్చేవే. మిగతా బళ్ళలో నలుగురయిదుగురు చొప్పున యాత్రికులున్నారు. వారిలో అధికసంఖ్యాకులు స్త్రీలే.

అన్నింటికన్నా ముందున్న గిత్తలబండిని తోలుతున్న రామిరెడ్డి పగ్గాలు వదిలివేసి కాళ్ళు దగ్గరకు ముడుచుకుని కునికిపాట్లు పడుతున్నాడు. ఆ వెనుక రామిరెడ్డి తల్లీ, పెళ్ళాం, దానమ్మలీ ఆ కొద్దిపాటి స్థలంలోనే సర్దుకుని మైమరచి నిద్రిస్తున్నారు. తొట్టెలో బట్టలపెట్టె, పచ్చడిజాడీ, బియ్యపుమూట భద్రంగా అమర్చి ఉన్నాయి.

అకస్మాత్తుగా ప్రశాంత వాతావరణాన్ని భగ్నపరుస్తూ దగ్గర్లోనే ఎక్కడో పొంచి ఉన్న నక్కల గుంపొకటి వికృతంగా అరవసాగింది. ఆ అరుపులకు కీచురాళ్ళ శబ్దం తోడై మరింత వికృతంగా ధ్వనించింది. నిశ్శబ్ద వాతావరణంలో హఠాత్తుగా చెలరేగిన వికృతధ్వనులకు రామిరెడ్డి గిత్తలు బెదిరిపోయి పరుగు లంకించుకున్నాయి. వెనుకవస్తున్న బళ్ళన్నీ ముందున్న బండిననుసరిస్తూ పెద్దపెద్ద

దుమ్ము మేఘాలను సృష్టించాయి. వాటి మెడల్లోని మువ్వలు ఎగిరెగిరి పడుతూ యాత్రికులకు మేలుకొలుపులు పాడాయి.

ఈ గోలకు మగత నిద్రలోనున్న రామిరెడ్డి ఉలిక్కిపడి లేచి పగ్గాలందుకుంటూ చుట్టూరా కలియజూశాడు. ఎదురుగా నడిరోడ్డుమీదినుంచే దారెడు త్రాచు పామొకటి చరచరా ప్రాకుతూపోయి రోడ్డు ప్రక్కన అడ్డూ అదుపూ లేకుండా పెరిగి పోతున్న దుబ్బులచాటున మాయమయ్యింది. సర్పదర్శనంతో రామిరెడ్డికి మిగిలి ఉన్న కొద్దిపాటి నిద్రమత్తూ పూర్తిగా ఎగిరిపోయింది. పగ్గాలు సరిజేసి నెమ్మదించిన గిత్తల్ని అదుపులోకి తెచ్చాడు.

"ఏమైందిరా అబ్బాయ్ ?" అంటూ ముసలమ్మ కళ్ళు నులుముకుంటూ లేచి కూర్చుంది. అత్తగారితోపాటే రామిరెడ్డి పెళ్లాం జానకమ్మకూడా లేచి, ఏమీ మాట్లాడకుండా ఒకమూల ఒదిగి పోయింది.

"ఏంలేదులే, నక్క కూతలకి గిత్తలు బెదిరాయంతే !" అని రామిరెడ్డి ప్రేమతో గిత్తల వీపులు నిమిరాడు.

ముసలమ్మ గొంతుతో కమ్మల్లోకి దిగి తిరునాళ్ళ గొప్ప చెప్పి. అమ్మవారి మహిమల్ని గొప్పగా వర్ణించ సాగింది. అత్తగారి కమ్మలకు 'ఊ' కొట్టడానికి కూడా చక్కమంచి నోరు తెరవని కొత్తకోడలు మాటమాటకూ తలూపటం మొదలెట్టింది.

"ఇంకెంతదూరం మావా ?" అనడిగాడు రామిరెడ్డి బావమరిది వేణు, తొట్లో కొచ్చి కూర్చుని రామిరెడ్డి చేతుల్లోని పగ్గాలు తీసుకుని గిత్తలకు హుషారిస్తూ.

వేణువంక అదోలాచూసి "ఏమంత తొందర ? తెల్లారేసరికి చేరుతాంలే !" అని ముక్తసరిగా జవాబిచ్చాడు రామిరెడ్డి.

"నీకేం, అలాగే అంటావ్ ! ఈ రెండురోజుల ప్రయాణంతో నావళ్ళు హూనం అయిందనుకో !" అన్నాడు వేణు చిక్కమొహం పెట్టి.

"మరీ అంతసుకుమారుడవయితే రేపు వ్యవసాయం ఎలా చేస్తావోయ్ ?" అన్నాడు రామిరెడ్డి నవ్వుతూ.

"వ్యవసాయం చేయాల్సిన ఖర్మ నాకేమిటి ? అయినా దానికేంగాని ఇంతకీ అక్కడన్నా స్నానానికి నీళ్ళు దొరుకుతాయా ?" అనడిగాడు వేణు చేతి కందిన గిత్తతోక పట్టుకు మెలిపెడ్తూ.

వేణు వేసవి సెలవుల్లో అక్క, బావల్ని చూసిపోదామని సరాసరి పట్నం నుండే వచ్చేశాడు. 'ఎస్సెల్సీ' రెండోసారే ఏడుస్తున్న వేణుకు దేముళ్ళమీదా,

దెయ్యాలమీదా కోపం ఏమీ లేకపోయినా, వచ్చి ఒక్కరోజన్నా గడవకముందే తిరనాళ్ళకు పోదామంటూ మునలమ్మ రామిరెడ్డితో పోరుపెట్టడంచూసి హతాశుడై పోయాడు. దాంతో తిరనాళ్ళలో తిష్టవేసి భక్తుల్ని పునీతుల్నిచేసే అమ్మవార్లమీదా, అయ్యవార్లమీదా అకారణంగానే కోపం ముంచుకు వచ్చింది. "మీరు పోతే పోయారుగాని నేను మాత్రం రాను పొం"డన్నాడు. పాపం మరి పల్లెటూళ్లో శెలవులు నాలుగు రోజులూ కులాసాగా గడుపుదామని వచ్చాడాయెను.

రామిరెడ్డికికూడా యీ ప్రయాణం ఇష్టం లేదు. ఎండల్లో రెండురోజుల ప్రయాణం. ఎండలు భగ్గుమంటున్నాయి. గిత్తలు ఏమవుతాయోనని అతడికిభయం. కాని, తల్లిమాటను కాదనలేడు. అందువల్లనే ఏమనకుండా ఊరుకున్నాడు.

"అదేమిట్రా! ఇంతదగ్గర్లో తిరనాల జరుగుతూంటే రామంటారేంటమ్మ? అమ్మవారిని దర్శించుకుని కొబ్బరికాయకొడితే ఎంత పుణ్యమో మీకేం తెలుసు!" అంటూనే రామిరెడ్డికి ఆజ్ఞలు జారీచేసింది. మునలమ్మ దైవభక్తిలో అపరిమితమైన ఆతురతగా కనిపిస్తాయామెకు.

* * *

రామిరెడ్డి బండి సిద్ధం చేశాడు. యీమధ్య పనేమీలేక బలిసి ఉన్న గిత్తలు ప్రయాణ సన్నాహాలుచూసి ఆనందంతో రంకెలు వేశాయి. అందుకూ బయలుదేరుతూంటే ఎవరికీ చెప్పకూడా బండి ఎక్కక తప్పలేదు. బండి బయలుదేరుతుండగానే మునలమ్మగారి హడావుడి ప్రారంభమయింది. "ఓ సూరమ్మక్కా- అనసూయమ్మత్తా, ఇల్లు కొంచెం చూస్తుండండేం?" అని బండిలో నుంచునే అప్పగింతలు చెప్పడా, అంతలో ఆగి "ఓరే అబ్బాయ్, కావడికాయలో నీళ్ళు నింపావటరా?" అని సందేహాలు వెల్లడిస్తూ మొత్తానికి వేగానైతేనేం 'బయల్దేరాం' అనిపించింది.

బండి ఊరి పొలిమేరలు దాటేసరికే ప్రక్కగ్రామంనుంచి వస్తున్న మరో నాలుగు బళ్ళు వచ్చి కలిశాయి. మునలమ్మ ఆబళ్ళలోని ఆడంగులతో ఇట్టే స్నేహం కలిపేసింది. అత్తగారి మాటలను జానకమ్మ వంతపాడింది.

ఈ రెండురోజుల ప్రయాణంలోనూ దారిలో ఇంకా అనేకబళ్ళు కలిసాయి. అవన్నీ తిరనాళ్ళకు బయల్దేరిన యాత్రికులతో నిండిన బళ్ళే. వారిలో చాలామంది బళ్ళకు ప్రభలు కట్టుకు వచ్చారు. యీ సందడిచూసి వేడుక మొదట్లో కొంచెం ఉత్సాహం కలిగినా గతుకులరోడ్డుమీద పరుగెడుతున్న బండి కుదుపులకి ఒళ్ళుపచ్చడవుతున్నకొద్దీ, అసలే అంతంతగా ఉన్న ఉత్సాహం చచ్చి 'ఈ నరక మింకెంత

పేపురా బాబూ ?" అనుకొంటూ మసలమ్మను లోలోపలే తిట్టుకో సాగారు. దానికి తోడు వేసవిఎండలకు చెమటలు కాల్వలు కట్టి పెళ్లా. గుడ్డలూ కంపుకొట్టసాగాయి.

ఎంత ఇబ్బందిగా ఉన్నా దారిలో ఎక్కడా స్నానానికి అవకాశమే చిక్క లేదు. దారిలో ఎక్కడనయినా బావి ఎదురయితే బస్సులోనివాళ్ళంతా కుండలలో కాచేటికాయలంతో అక్కడ తిరిగారు. దాంతో నీళ్ళకోసం తొక్కిసలాట ప్రారంభం. ఇంక స్నానాల అవకాశ మెక్కడ ? దాంతో వేణుకు అంతకుముందులేని దేవుడు ఇప్పుడు గుర్తుకురావటం మొదలెట్టాడు. అందుకనే గమ్యస్థానం దగ్గరపడుతూం దంటే స్నానం సంగతెత్తాడు. అంతరాత్రివేళ స్నాన జపం చేస్తున్న వేణును చూసి ఏమనుకోవాలో అర్థంకాలేదు రామిరెడ్డికి.

"ఓస్. దానికేం. తెల్లారనీ. ఓ పెద్ద చెరువుంది. దాన్నిండా తెలుపు నీటిపుట లోతు నీళ్ళూ. తనివితీరా యీతకొట్టొచ్చునులే" అన్నాడు వెటకారంగా.

"ఏమైనా వచ్చేటప్పుడు నేనుమాత్రం బస్సులో రాను !" అన్నాడు వేణు. రామిరెడ్డి మాటలలోని వ్యంగ్యాన్ని గమనిస్తూనే.

"అలాగనా పాపం ! మరి ఎగిరివస్తావా ఏం ?" అన్నాడు రామిరెడ్డి. ఇంకా పరిహాస ధోరణిలోనే.

"బస్సు లేనట్టు మాట్లాడతావేం !" అన్నాడు వేణు. రామిరెడ్డివంక చురచురా చూస్తూ. వెనక కూర్చున్న జానకమ్మ ఆ మాటలు విని తమ్ముడివంక కోపంగా చూసింది. అదిచూసి వేణు తలవంచుకున్నాడు.

"అలాగే వస్తువుగానిలే !" అన్నాడు రామిరెడ్డి. పైకివస్తున్న నవ్వును ఆపుకుంటూ. విజయవాడనించి రోజు రెండువాడు బస్సులు తిరుగుతున్నాయన్న మాటేగాని. అవన్నీ బయలుదేరేచోటే నిండిపోతాయి. మధ్య గమ్యస్థానం వరకూ దిగేవాళ్ళెక్కడా ఉండరు. దానికితోడు రోడ్డంతా బురదతో నిండి ఉండటంవల్ల బస్సులుకూడా వాటిని తప్పించుకుంటూ వెళ్ళనడకలు నడవాల్సిందే. అందుకోసమా ఆపలే పల్లెటూళ్ళ బళ్ళు. బస్సుమోతవినగానే ఎడ్లు బెదిరి దారికడ్డంగా పరుగులు తియ్యటం. పగ్గాలెంత బిగబట్టినా ఆగక చివరికి బండివాళ్ళు దిగి వాటి నదుపులోకి తేవటం. ఈలోగా బస్సులోని ప్రయాణీకులు తీరికగా ఒకటికో, రెంటికోపోయి రావటం యాత్రికవాళ్ళ రోజుల్లో సర్వసామాన్యమే. అందువల్లనే స్వంతబండి అంటూ ఉన్నవాళ్ళు రెండురోజుల ప్రయాణమైనాసరే బండి కట్టుకొస్తారేగాని బస్సుమొహం చూడరు.

• • •

బండి మలుపు తిరిగింది. ఎదురుగా గంభీరంగా [illegible]న్న కొండ మరింత దగ్గరవుతూంది. ఆకొండ దగ్గర మలుపుదాటితే [illegible]స్థానం చేరుకున్నట్లే. ఆకొండచాటునుంచి లేలేత సూర్యకిరణాలు బయల్వెడలి లోకాన్ని వెలుగుతో నింపుతున్నాయి. యింత వరకూ ఉన్న నిశ్శబ్దం అంతమై ప్రయాణీకుల కంఠాలతో పక్షుల కిలకిలా రావాలు, అడవి జంతువుల అరుపులు కలసి కోలాహలం చెలరేగింది.

కొండమలుపు తిరగగానే ముందుగా చెరువుకట్టమీది అమ్మవారిగుడి శిఖరానికి ఉన్న ఇత్తడి కలశం తళతళా మెరిసిపోతూ ప్రత్యక్షమయింది. చెరువుకట్ట దిగువన పందలాది బళ్ళు చెల్లాచెదురుగా దింపి ఉన్నాయి. ఆ ప్రదేశమంతా పశువుల మలమూత్రాదులతో నిండిఉండి భరించరాని దుర్గంధం వెదజల్లుతూంది.

మరోవైపున సంత అప్పుడే ప్రారంభ మయింది. రాత్రిగా అప్పుడే వచ్చిన వ్యాపారులు [illegible] ఆక్రమించేస్తున్నారు. బట్టలకొట్లు, పచారీ దుకాణాలు, పిల్లలగిల్లా ఆటబొమ్మలు, ఆ సంతలో దొరకని వస్తువంటూ లేదేమో!

సంతలో అప్పుడప్పుడే గిరాకీ ఎక్కువవుతూ [illegible]. తిరునాళ్ళకొచ్చే జనంలో [illegible] సంఖ్యవారే. వాళ్ళలో [illegible] సంఖ్య బహుస్వల్పం. [illegible] ఎగిరి పోతాయి. [illegible] లాటి [illegible] చేస్తోంది. ఆ [illegible] యీ రెండు రోజులూ మంచి అదాయం.

రామిరెడ్డి బండిని చెరువుకట్టవారనే దింపి, [illegible] మురుపు చెల్లించుకొని [illegible] పుచ్చుకున్నారు.

పాపాల్లు వచ్చిరుని అంతా స్నానాలకు బయలుదేరారు. అసలే వేపపుల్ల నమిలి నమిలి చేదుతో వస్తున్న వేణుకు ఆ వాతావరణం చూడగా చూడగా వాంతులవుతాయేమోననిపించింది. అలాగే నడుస్తూ, సంతలోని విశేషాలు చూస్తూ కల్లంగళ్ళు ఎదురయినప్పుడు ముక్కు మూసుకుంటూ రేవుకు చేరుకున్నారు. చెరువు చాలా పెద్దదేగాని, పందలాది జనం అన్నివేపులనుంచీ దిగి స్నానాలు చేస్తూంటే చూడటానికి చిన్నదిగానే కనిపిస్తూంది. జానకమ్మా, మునలమ్మా స్నానాలకు ఆడవాళ్ళ రేవుకు వెళ్ళారు.

రామిరెడ్డి, వేణూ జనం పల్చగా ఉన్నవైపుకుపోయి మొహాలు కడుక్కొని స్నానాలు ముగించారు. ఆ చెరువునీళ్ళు నోట్లో పోసుకోవటానికే వేణు సందేహించాడు. తిరునాళ్ళకొచ్చే జనమంతా పాచి మొహాలు కడుక్కొనేదీ, స్నానాలు చేసేదీ అందులోనే.

ఆ చెరువుగట్టుమీదే చిన్నా పెద్దా కాని పూర్వకాలంనాటి గుడి ఒకటుంది. అందులోనే ఉంది అమ్మవారి నల్లరాతి విగ్రహం. చెరువుగట్టునే ఉండటంవల్ల గుడినిబట్టే చెరువుకు కూడా ప్రాముఖ్యం వచ్చి పడింది. ఆ చెరువులో స్నానం చేసి మరీ అమ్మవారి దర్శనం చేసుకోవాలి.

అమ్మవారికి పూజా పునస్కారాలు జరిగేది ఏడాదిలో యీ రెండురోజులు మాత్రమే. అసలా జనసంచారం అంతగా లేని అటవీప్రాంతం. సామాన్యంగా ఆప్రాంతం ఎప్పుడూ నిర్మానుష్యం; కాని తిరునాళ్ళు జరిగే యీ రెండురోజులూ మాత్రం ఆ ప్రదేశమంతా వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన యాత్రికులతో కలకలలాడుతూ ఉంటుంది. ముఖ్యంగా హరిజనుల యాత్ర, అదివైశ్యులాలం నుంచి కూడా తండోపతండాలుగా వచ్చి పడతారు.

అందరికీ స్నానాలకూ, త్రాగటానికీ కూడా ఆ చెరువొకటే; అడవి ప్రదేశాల్లో ఎక్కడా నీటిసౌకర్యం లేదు. ఒకమైలు దూరం నడిస్తే చిన్నవాగు ఒకటి ప్రవహిస్తుంది. కాని, వేసవికాలంలో అందులో కనిపించేది మిలమిల ఇసుక మెరుపే మాత్రమే;

ముసలమ్మా, జానకమ్మా స్నానాలు ముగించుకుని, అమ్మవారి దర్శనం చేసుకుని వస్తూ, పసుపు కుంకుమ సమేతంగా కొబ్బరికాయలను సమర్పించుకున్నారు. ముసలమ్మకు అమ్మవారి సంబరాలంతగాలో తోచటేమో. ఇంటికోడలికి పుట్టిన పిల్లాడు బతికితే వచ్చేయేడు పాతిక కొబ్బరికాయలూ, పుట్టెడు బెల్లం నైవేద్యంగా సమర్పించుకుంటానని మొక్కుకుంది. అంతమందిలోనూ అత్తగారన్న మొక్కుబడి మాటలకు జానకమ్మకు సిగ్గుదొంతర్లు ముంచుకు వచ్చాయి.

చేయవలసిన 'కర్మకాండ' ముగిసాక నెమ్మదిగా బండిమట్టు చేరుకుని పాపాను నిద్రపుచ్చుతున్నారు. ముసలమ్మ అప్పుడే చెట్టుక్రింద పొయ్యి రాజేసి రెండు కూరలతో సహా అన్నంవండి విస్తళ్ళు వేసింది. భోజనాలయ్యాక సంత చూసొద్దాం రమ్మంటే పనేమిలా రాదని బండిలోనే పడక వేశాడు వేణు; రామిరెడ్డి వాళ్ళని దిబ్బమీద నోటారి తమ్ముడుని తోడ్పాటా, తల్లిని వెంటపెట్టుకుని సంతకు బయలుదేరాడు.

రెండురోజుల కోలాహలం ముగిసింది. యాత్రికులంతా సామాన్లు సర్దుకుని ప్రయాణమయ్యారు. రెండురోజుల విశ్రాంతి తరువాత గిత్తలు లేచి పళ్ళు విదిలించుకున్నాయి. వాటి మెడల్లోని మువ్వలు గలగల మన్నాయి. ముసలమ్మ ఆఖరుసారిగా అమ్మవారి దేవాలయంవేపుగా నమస్కారం పెట్టింది.

వేణు పగ్గాలు పుచ్చుకుని తొట్లో కూర్చున్నాడు. వేణు చేతిదెబ్బ రుచి మాచిన గిత్తలు పరుగులంకించుకుని క్షణాల్లో అన్ని బళ్ళనూ దాటి ముందుకు పోయాయి. "ఒరే వేణూ, వాటిని చంపకురా!" అని కేకేశాడు వెనుక కూర్చున్న రామిరెడ్డి.

ఆ చెరువునీరు త్రాగినందుకు అనుకున్నట్లుగా వేణుకు వాంతులు రాకపోయినా, జానకమ్మకుమాత్రం బండి కదిలినప్పటినుంచి విపరీతంగా డోకోవటం మొదలుపెట్టింది. ఊరు చేరుకున్నాకకూడా వాంతులు తగ్గలేదు. తిండి సయించలేదు. ఊరికిచేరుకున్న నాలుగోరోజున జానకమ్మ పరిస్థితి మంచానపడింది. ఆ మర్నాడే మొహంనిండా ఎర్రని పొక్కులు లేచాయి.

జానకమ్మ పరిస్థితిచూసి రామిరెడ్డి, వేణూ ఆందోళన పడ్డారు. ముసలమ్మ మొహం మాడిపోయింది. నాటువైద్యుడు పూజారి వీరశాస్త్రిచూసి మసూచి సోకిందని తేల్చేశాడు.

మరి నెలరోజులవరకూ జానకమ్మ మంచం దిగలేదు. చివరికి జానకమ్మ మొహంనిండా ఎక్కడా ఎడంలేకుండా గుంటలు పడ్డాయి. మరీ వికృతంగా కాకపోయినా యీనెలరోజుల్లోనూ మనిషి పూర్తిగా మారిపోయింది.

అప్పుడు కొంచెం నెమ్మదించగానే వేణు సెలవులయిపోతున్నాయని పట్నం వెళ్ళిపోయాడు. వేణువెళ్ళిన నాలుగోరోజున రామిరెడ్డికి ఉత్తరం అందింది. "నాన్నా, నేనిప్పటికి క్షేమంగానే చేరుకున్నాను. కాని ముందుకూడా క్షేమంగా ఉంటానా? అనే విషయం నన్ను పట్టి పీడిస్తూంది. ఇక్కడేగాక యీ చుట్టుప్రక్కలకూడా మసూచి తీవ్రంగా ఉంది. మొదట ఒక్క మనఊళ్లో మాత్రమే అనుకున్నాను. కాని జిల్లా అంతటా వ్యాపించుకుందని ఇప్పుడే తెలుస్తూంది. చివరికి మంచినీళ్ళు త్రాగుదామన్నా భయం. యీరోజే నేను మావూరి కెళ్ళి పోతున్నాను. యింతకీ మసూచి యిలా వ్యాపించటానికిగల కారణమేమిటో యీపాటికి గ్రహించే ఉంటావని ఆశిస్తున్నాను." రామిరెడ్డి ఆ ఉత్తరం చదివి ఒక్క పెద్ద నిట్టూర్పు విడిచాడు.

[తరువాయి 35 వ పేజీలో]

వనమయూరి

"కవయిత్రి తిలక"

—శ్రీమతి వసంతాదేవి, సాహితీ సమితి.

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]
ఘనఘనాఘనమూర్తితో మరల జగము.

[illegible]
వెల్లివిరియుచు నుండగా వేదరూపు
[illegible]
ఘనఘనాఘనమూర్తి నీవనమయూరి !

సమీక్ష :

విశ్వనాథవారి "శబరి"

— "జనార్దనుడు"

కవి ప్రకృతిలోని అందాలను గని, మనోహరమ్ముగా పాఠకుల యొక్క అంతర్నేత్ర ఎదుటికంగా పొందుపరచు [illegible] సిద్ధాంతమూ, కవిత్వము సాధించుకొనిన మహాకవి [illegible].

[illegible] శబ్దము, అర్థము [illegible] మహాకావ్యము [illegible]? [illegible] చూపించాలి. [illegible] యొక్క [illegible] చిత్రించాలి. [illegible] ప్రకృతి, శిల్పము, [illegible] మైన భావనా [illegible] మహా [illegible]. ఇవి [illegible].

[illegible] రామాయణ కల్పవృక్షము [illegible] వాల్మీకి రామాయణానికి [illegible] స్వతంత్రముగా [illegible] మహాకవి.

'[illegible] కల్పవృక్షము' [illegible] 'శబరి' పాత్రయందలి [illegible] విశ్లేషణ [illegible] చేస్తాను.

శబరి యోగిని. తన చిత్తవృత్తులన్నీ రాముని పైనుంచి యామె తన తనువును విస్మరించినది. మతంగుని పరిచర్యలు కానలో తిరిగి తిరిగి కాళ్ళు కంచెలు కట్టినవి. ప్రతిదినము కూరలూ, పళ్ళూ, మౌని చేస్తున్న యజ్ఞమునకు తెస్తున్నది. రాముని కొఱకు దీర్ఘకాలపు ప్రతీక్షచేత ముడుతలు పడిపోయిన శరీరము సన్నపడి పోయినది. ఎండి వంకై పోయినది. ఇట్టి సమయమున హరీంద్రమణులయిన రామభద్రులు వస్తారనీ, వారి రాకకు నిరీక్షించ వలసిన దిగా ఆజ్ఞాపించి శ్రీ మతంగుడు దివమునకు వెంచేసినాడు.

నవవాష్ప కాంబుధిని కాయుడూ, దాక్షిణ్య మర్యాదా మంజులమూర్తి, భూజాని విరహాగ్ని తప్తుడయిన రాఘవుడూ, ఆరగ్వధ కిసాలయ చ్ఛాయ మేని వాడయిన లక్ష్మణస్వామీ, ఇద్దరు కూడా కబంధునికి మోక్షమును ప్రసాదించి పంపాతీరమునకు వస్తున్నారు.

పంప పడమటి ఒడ్డు వెంబడి వెళ్ళుతూ,

'శిఖరాయాత శిశిరతోయ పంపాంభోధి సంభాషణమునకు' ఉత్తరీయములు విప్పుకుంటూ వెళ్ళినారు.

అప్పటికి రామచంద్రుడు పూర్తిగా విరహి యినాడు. పంపాసరస్సు యొక్క విస్తృత తరంగ శీకరములకే [illegible] విరహబాధను వ్యక్తీకరించినాడు.

కావ్య [illegible] మును మరచిపోయిందా (?) [illegible] మునకు సూచన చేస్తూ కవి ఇలా వ్రాస్తాడు:

'[illegible]
[illegible], పంపా [illegible]
[illegible]
[illegible] మున్.'

అప్పటికే [illegible] ఉండిన ఆ [illegible] చేసుకొన్నది. ఈమెను [illegible] రాముని కొరకు [illegible] న్నది.

కావున నే '[illegible]' '[illegible]' అని ప్రయో గించినాడు.

ఇది [illegible] రాముని [illegible] చేయడానికి మస్తకమును [illegible] చేస్తాడు.

"[illegible]
[illegible] కుసుమ [illegible]
[illegible]
[illegible] రాముని మీద [illegible]"

మస్తకమునకి ముందులో తులసిపేసు ఉన్నది. శరీరమునుండి ఎత్తని విభూతి అలుము కున్నాడు. ఆ పుష్పవాసులను సంగ్రహించి రామునిపైకి వడిగా విడిచినాడు. భక్తి గల శబరి యొక్క ప్రతిరూపం ఆ తులసిపేసు, మెత్తని మేని విభూతి.

(శ్రీ)రామునికి శబరిని చూచేకోరిక ఉదయింప చేసినాడు పూవిలు కాడు. రెండడుగులు వేసేసరికి శబర్యాశ్రమం కానవచ్చినది.

ఆమె యోగినీత్వము నిట్టమొయిలు వెల్గులవలె ప్రకాశమును చూపు తున్నది. అలా వున్నవి కొన్నిపూలు. భక్తియనునది ఒకానొక రసము. అట్టి రసానుభూతుల వాంఛా పరిపాక మూర్ధాకారము శబరిమనస్సు. అలా ఉన్నవి కొన్నిపండ్లు; కొన్నిపూలు "గోవు పొదుగులవలె గర్భమంథరోజ్జ్వల మధువులు"

ఇట్లు ఉన్న పుష్పములూ, ఫలములూ తీసికొని పిడిపిడిగా మెట్టపళ్ళికలో నుంచి మెల్లగా వచ్చినదామె,

"ఎట్టు తపసి దాక నెండిన చెట్టు నిమ్మ
శేఖర [illegible] [illegible]"

పండ్లనామె [illegible] పెట్టుకొని రాముని చూడవచ్చిన శబరి పై చెప్పబడినట్లు వచ్చినది. ఇది వాచ్యాలంకారము. శబరియొక్క తపస్వినీత్వమును, యోగినీత్వమును వ్యంగ్యముగా చెప్పబడినది. ఇట్టి ఉపమానము విశిష్ట చమత్కార హేతువు. ఇది శబరిపాత్ర [illegible] విశేషము.

అన్నింటి [illegible] ప్రశస్తమైన స్వామిని చూడగనే శబరి తన శరీరమును తాను అమాంతము పట్టుకొనలేక పోయినది. వచ్చిన ప్రభువు అతిథి. పూజ చేయాలి. ఈపనులన్నీ తానే మఱచిపోయినదామె.

తలపై [illegible] పెట్టిది [illegible] 'యయోధా [illegible]
వలెం [illegible] [illegible] ప్రాణేశు మువ్వెత్తిన
వ్వాల [illegible] [illegible] మూర్చిల్లి [illegible]
వలె నన్నుగా 'ఉనిప్పుడు మఱచితి స్వామి [illegible] రామ [illegible].

ఆమె ఆకాశములూ, సముద్రములూ, వనములూ అన్నీ మఱచిపోయినది. ఆయన శరీరము సౌందర్యము మూర్తీభవించిన మూర్తి కాబట్టి, శ్యామల శరీరము కాబట్టి.

ఆయననుచూచి తలపైనున్న బుట్ట దింపలేదు. ఆయన పదరాజీవములందు పుష్పాలు చల్లలేదు. క్షేమసమాచారాలడుగలేదు. ఆమె ప్రశ్న యేమిటి? రాముని హృదయావిర్భూతమైన ఆ ప్రశ్నకు సమాధానమేమిటి? ఆత్మ పరిపాకము మూర్తీభవించిన శబరివంటి మహాభక్తురాలు మరలేదు. అదే రాముని సమాధానమునకు ప్రాతిపదిక.

శబరిని గాంచుచున్న రాముని అన్న, శబరి మనస్సునందు నాట్యాలు చేస్తున్నది. ఆమె కన్నులలో రాముని ప్రతిబింబాలు కనబడ్డాయి.

తనకుతానై ప్రభువు ఆమె తెచ్చిన పళ్ళికలోని పుష్పాలను తన పాదముల యందు జల్లుకున్నాడు.

"అయ్యో" అంటూ ఆమె కన్నులలో రెండు చిఱువాగులు నృత్యాలు చేయగా పూలు ఆయన పాదములపై చల్లి అతి రుచ్యములయిన పండ్లను చూపించినది. కాళ్ళు కడుగుకొనలేదు. కనులు తుడుచుకొనలేదు. స్నానము లేదు. సంధ్యయూ లేదు. ఎలా తింటాడు?

"ఈ దేశంబున చెట్టుచెట్టు గృహమే యీనాకు నీకమే స్నా
నాదుల్ నిత్య పవిత్రమూర్తికికి, మర్యాదామహాంభోధికిన్."

అని ధర్మ ప్రవృత్తి స్వకృపక్షమయై పలుకుతుంది శ్రమణి.

తనచే తేబడిన పండ్లు రాముడు తింటాడని ఊహచేసినదామె. కారణము?

'పతనమవకుండను నేను వచ్చితిని స్వామి!
చిత్తముంచుట ఊహ చేసితినిగాని!'

ఆమె మనస్సు సత్ ప్రవర్తనయందు వృత్తము గావించినది. ఆ ఊహ అందుకే ప్రవర్తిల్లినది.

పరిచారికాస్వభావము నాకు మరియాద
చేయనక్కరలేదు చిత్తజన్మ!
అల అగస్త్యాది మహర్షుల వచనముల
ఫలము తీరుచినావు ప్రాణనాథ!

బహుపుణ్య బలము తాను చేసుకొన్నది కావున రాముడు ఆమె ఆరామమునకు వచ్చినాడు. సీతకు రామునిపయి రాగము, రక్తి. శబరికి రామునిపై రక్తి, విరక్తి. ఇట రక్తియనగా రాగమన్నమాట. తత్ రాగము నందు విరక్తి యాపాదింపబడి యున్నది.

రక్తి, విరక్తి యీ రెండింటిలో సౌందర్య మున్నది. ఈ రెండు సంస్కరణములూ పరిపుష్టములు.

అందుకే రాముడు శబరికి 'చిత్త జన్మ' 'ప్రాణనాథా' అనుటకు అధికార మిచ్చినాడు. ఆమె కోరినమిత అంతమును జూడలేదు కాబట్టి.

దానిని సమర్థిస్తూ రాముడిలా అన్నాడు.

నీ యీడేమిటి. నీమమేను భుజగీనిర్మోకమన్నట్లుగా
నా యీడేమిటి, నా శరీరము సంతానద్రుశాఖాకృతిన్
బోయెంబో నను జిత్తజన్మ డనుచుం బొల్లింబడన్ ప్రాణనా
థా యంచాడెను నాకు నీయెడలఁ జిత్తంబట్లనే యున్నదిన్.

వృద్ధ అయిన శబరిని గూర్చి, తపస్సును గూర్చి పాము కుబుసముతో పోల్చినాడు. ఆమె శరీరము ముడుతలుబడి కుబుసమువలె సంసిద్ధమయినది. ఇది శబరీ రాముల సంభాషణ.

'అంగీకరించిన నస్మదానీతముల్
సంస్కారగింపవే ప్రాణనాథ
యన్నది శబరి, స్వాద్వంశముల్ ఉదర సం
ధ్యా బాలచంద్ర శృంగాగ్రములుగ
నవి నీవుగనిచూచి నుతిసత్యములటంచు
తెలియున్ నేనెట్టుఁ దినగలుగుదు
నన్నాడు స్వామి, నేత్రాంతముల్ పూర్ణిమా
చంద్రికావల్లీసాలములుగ
స్వామి ప్రసన్నముఖమునఁ బ్రథమమందు
నేను గనిచూచియే తెచ్చినా ననంగ
శబరి, శ్రీరామచంద్రుడు నిబిడ మంద
మృదుసుహాసుడు చూచె సౌమిత్రివంక'

అవి తనచేత అంగీకరించిన ఫలములు. ఆ ఫలములు స్వామిచేత అంగీకరించ పడినాయా ? సత్ తనువుగల శబరి కావున, తత్ యోగినీత్వ మనస్సంజనిత ముగ్ధాకారములు ఆ పండ్లు కాబట్టి అవి ప్రభువుచే అంగీకరించబడ వలసిన పనిలేదు.

అందుకే తనచేత అంగీకరించబడ్డ ఫలములను తినమన్నది. సందేహాస్పదుడయిన ప్రభువు నాగపతివంక చూచినాడు.

శబరి ఫాలరేఖలలో కొంచెము భయముత్పన్నమై ఇట్లన్నది.

'తాను అనాగరకురాలు. తనకు ఆతిథ్యమెలా ఇవ్వవలయునో తెలియదు. రుచిచూడమంటే తెలియని తపస్వినీత్వము గలది. తను చెడుసేత చేసినచో క్షమించమన్నది.'

ఇలా అంటున్నది శబరి. ఆమాటలు అనుచున్నపుడు రామునికి శబరిపై గల సౌందర్య పిపాస ఎక్కువైనది. అదే రాముడిచ్చే మోక్షశ్రీకి ప్రాతిపదిక. అందుకే ధరాత్మజాహ్వ్యాతిని విస్మరించినాడాయన.

మౌని పరిచర్యకు కాళ్ళు కండెలు గట్టినవి. అగ్నిపరిచర్యకు కుశలూ, దర్భలూ, ఇంధనములూ తీసుక వచ్చినది. వర్షఋతుసేవచేసి, ఉముక, పిడకలపై గప్పి అగ్నిపరీక్ష గావించినది. దీర్ఘకాలపు శ్రద్ధచేత తననే భర్తగా కోరి క్షణక్షణ ప్రతీక్ష చేస్తూ కన్నుల తామరసముల నోచ్చినది.' అంటూ రాముడు చెబుతూ ఫలముల ఆరగిస్తున్నాడు. అట్లు చెప్పుచు తినుచున్న రాముని అవలోకిస్తున్న శబరి నేత్రాంభోజములలో నవప్రవాహాలు నాట్యాలు సలిపినారు.

నిజముగా రాముని వాకిట రావల్లిక వినుమటుకు ఆమె శిరస్సు ముగ్గుబుట్టవలె అయినది.

స్నేహము చేత, అర్చించుటచే ప్రియగా స్వామి సేవించుటకు ఆమె యోగ్యురాలైనది.

ప్రభువు దయాళువు. రామునివలన ప్రాణములు గూటిలో తీరగా ఆమె తీవ్ర ప్రతాపశక్తమైన తన ఇంద్రియములు ముక్తిగా పెట్టి ప్రయత్నించినది.

శబరి స్వామికి ఒక పేదరాలని. ఆమె మాటలు ధరించరాని నిస్పృహదివ్యార్థములయి కనబడినవి. అందుకే ఆయన పరమోదార ఫలానుభావిష్ట శ్రమలు బాసిపోయినవి. ఇట్లు విశేష దివ్యఫలానుభావ ప్రభువును పొందినదామె.

ఫలములూ, పుష్పములూ వేళకు లభించే ఆశలేదు. చినిగిపోయిన వస్త్రములను తామిగతూ తుదారముచే కట్టలేదు. అగ్ని మాడి పొగపోయిన నేత్రముల ధరించలేక. ఉన్న వాతావరణమున "ఉత్తరాయణ దూర పర్యటనగామి" అయిన మతంగుడు శ్రీరామ భద్రులకు స్వాగతి చెప్పి రమ్మన్నాడనీ, తనను అగ్ని సంస్కారమున అనుమతి యివ్వాల్సిందిగా కోరుతుంది రాముణ్ణి.

శబరికి రామునిపై, శబరిపై మతంగునికి, రామునికి శబరిపై ప్రేమలు పలువిధములు.

అద్వైతమూర్తి అయిన రామమూర్తి, విరక్తియను సుందరత సాపాదించిన గడగట్టినమూర్తి శ్రీమతి శబరి. ఆ విరక్తి అనే అగ్నికి ఆమె ఇంధనమయి పోవాలి. అది స్వామి శబరి కిచ్చు మోక్షమునకు ఒక కళిక.

పుణ్యాశ్రమము కనగోరిన రామునికి, దిక్కులను చూపుతూ, చెట్లను ప్రదర్శిస్తూ "ఇది ముని తతిశిష్యసహిత సంభూత మాధురీ నిగూఢగర్భము"లని చూపిస్తుంది.

వెంటనే భక్తరంజని దివ్యగీతిలో పలకరిస్తుంది.

భక్తియను గనిని భుక్తి ఫలించిందో పుష్పించినదేమో ?

ఇలా భక్తి పరిపూర్ణ అన్నపరిపాకము గావించబడ్డ శబరి "నిష్పత్ర [illegible]" "[illegible] కేశ ధవళిత [illegible]" "[illegible] తేజము" నైన [illegible].

[illegible] రామస్వామి [illegible] భావనామయుడైనాడు. [illegible] భావనామయుడు. తన భావమున [illegible]. ఆ స్వామి [illegible] తాను స్వర్గము [illegible].

[illegible] ఆకారముగదాచిన శ్రమణి దేవతా [illegible] దేవత్వము [illegible] దివ్యసించినది [illegible].

[illegible] రాము [illegible]. [illegible] మూర్తి. రామమూర్తి. [illegible] ఒక దివ్యమాల్యానులేపనాది నవ మూర్తి [illegible] అవిన [illegible] విశ్వనాథ [illegible] ఈ పాత్రను [illegible] వెళ్లినాను.

[illegible] ఈ మహాకవిని అను [illegible] చేయవలసినదే !

ఇట్టి రామకథ వ్రాస్తున్న శ్రీ విశ్వనాథ కవిరాజగురువను ఒక నవ [illegible] ఇట్టి శబరిపాత్రను అన్యులకనుకరణీయముగా నిర్వహించిన కవి తాపమూర్తికి నమస్సుల నర్పిస్తూ ముగిస్తున్నాను.

గవెల్ వాలుమ, [illegible] పీఠమ్మకా
మానవ్యావృత మాధుపంచమును [illegible] ద్యోతదాంభఃకణ
శ్రీనృత్యంబులు చూపు నీ కవిత [illegible] !...

నీ వెవరవు?

— శ్రీ సి. రామరాజు

హృదయవార్థి తరంగ మువిలించి పైకెగిసి
నీలలోచన యుగాన నిస్తంద్ర తేజమై
నిగిడి నటియించెదవు నీవెవరవు?
నింగిపై వ్యాపింతువు నీవెవరవు?

గగనసౌధ శిఖాగ్ర [illegible]
వాయు [illegible]
[illegible]
[illegible] చెప్పు నీవెవరవు?

నక్షత్ర [illegible]
[illegible]
[illegible]
[illegible] చెప్పు నీవెవరవు?

[illegible]
[illegible]
[illegible]
[illegible] చెప్పు నీవెవరవా?



కథానిక :

“ఖండితపల్లరి”

శ్రీ “అనూనా”

విశాల నీలాకాశంలో విచిత్ర రూపాల్లో తెల్లటి మబ్బుతునకలు వ్యాపించి ఉన్నాయి. క్రింద ఘోషిల్లుతున్న నీలిసాగరం తెల్లటి నురుగులు గ్రక్కుతోంది. అస్తమించబోయే అరుణ బింబంనుంచి పుడమికి ప్రసరిస్తున్న కెంజాయతో ఆకాశపు అంచుల్లో ఆనంద దేవత ప్రకృతిని పరామర్శిస్తున్నది. ఒకవైపు మహాసాగరపు ఘోష, మరోవైపు మానవ సంద్రపు మిశ్రధ్వని. నురుగులు క్రక్కుతూవచ్చిన తరంగాలు ఒడ్డుతాకి మెల్లగా జారుకుంటున్నట్లు, వారపు శ్రమ తీరేందుకు. ఓపిక లేని, సెలవీని. ప్రొద్దుపోతే బస్సులెక్కవద్ద 'హిప్పీల' దాహ ఫలింపలేక. మారవువారు మెల్లగా వెళ్ళిపోతున్నారు. మితితప్పి మహాసాగరం చెలియలికట్ట దాటివచ్చినా ద్వితీయ రక్షణ శ్రేణిలా మేమున్నామంటే అన్నట్లు ట్యూబ్ లైట్ల కాంతిలో తళతళలు విరజిమ్ముతూ ఓడిరోడ్డు పొడుగునా వివిధ రకాల కొట్లు బారులుతీరి వేచిఉన్నవి. బెలూనులు, బొంగలు, వేరుశెనగలు అమ్మేవాళ్ళ హడావుడి కంతులేదు. అవును మరి, తిరిగి ఆరు నిండురోజులు దాటితేగదా ఆదివారపు పునర్దర్శనం. వారిధి తీరంలో జన సందోహం. వారికింత లక్ష్మీప్రసన్నం

వేరుశెనగ గింజలు ఒక్కొక్కటిగా నములుతూ సముద్రపు కెరటాలకు కొంచెం దూరంలోఉన్న బోటు నానుక్కూర్చున్నాడు ఆనందరావు. మక్కాని. తెరచాపలతో సాగరమధ్యంలో స్వైరవిహారం చేసే బోటు శోభ ఎక్కడ, అలల తాకిడికి ఒడ్డుకు నెట్టబడి, ఇసుకలో బిక్కుమంటూ ఒంటరిగా ఉన్న ఈబోటు ఇక్కడి శోభ? తైల సంస్కారంలేని ఉంగరాలజుట్టు, కొద్దిగా పెరిగిన గడ్డం, మాసిన లాల్చీ, పైజామా, మొత్తంమీద నాగరికుల దృష్టిలో ఆనందరావు వాలకం 'అదోలా' ఉంది. పేరులోనే 'ఆనందం'. మనిషి రూపంలోమాత్రం మృగ్యమని చెప్పొచ్చు. అలా వేరుశెనగలు నములుతూనే, అల్లంత దూరంలో కెరటాలతో పాటు ముందుకు వెనక్కు చెంగు చెంగున పరుగిడుతున్న పాపను చూస్తున్నాడు. తడిసిన గౌను పిండుకొంటూ తరుము కొస్తున్న పెద్ద అలను చూడలేదు కాబోలు ఒడ్డుచేరుతూ విరుచుకుపడిన అలతోపాటు పడి దొర్లుతున్న పాపను. ఒక్క పరుగునవెళ్ళి బయటకు లాక్కొచ్చి బోటుపక్కన కూచోబెట్టాడు. తడిసిన తలమీది

ఇసుకను చొక్కాతో తుడుస్తూ, తడిగౌను పిండుతూ, తత్తరపాటున 'అమ్మా' అంటూ ఏడుస్తున్న పాపను ఓదారుస్తున్నారు. జాలపాంజట్టు, సిల్కుగౌను, మెళ్ళో సన్నరాళ్ళ నెక్లెస్, పసిడి ఛాయన ముద్దులు మూటగడుతున్నది మూడేండ్ల పాప. ఆనందుని వేరుశనగల ఫలహారంతో కొంచెం ఊరడిల్లింది. అభిజాత్యం, అంతస్తులు ఎరుగని ఆ అమాయకపు హృదయానికి ఆనందునిచేతి వేరుశనగలు వెగటు కలిగించలేదు. 'అమ్మ నాన్న ఎక్కడతల్లీ!' అంటే అటువైపు చేయి చూపించడం మినహా మరి సమాధానం చెప్పదు. కొంచెం సేపటికి నవనాగరికత ఉట్టిపడుతూన్న దుస్తుల్లో 'ఆనీ, ఆనీ' అని పిలుస్తూ పాపను చేరింది తడవుగా ఒంటిమీది వస్త్రాలు తడిమిచూచి, పాపచేతిలో ఇంకా మిగిలిన నాలుగు వేరుశనగగింజలను లాగి పారవేసి, ఆనందరావువంక ఎగాదిగా చూసి, 'హ్యాండ్రెడ్స్, ఎంతకయినా తగుదురు. అయినా! ఆనీ నానాటికి రాలుగాయి అవుతోంది మరీ' అన్నా దా నవనాగరికుడు భార్యతో. ఎత్తుకుంటే బట్టలు ముడతలు నలుగుతాయని గాబోలు పాపను చెరొక చెయ్యి పుచ్చుకుని మరోమారు ఆనందరావువంక మురమర జూసి, చరచరా సాగిపోయారు. వెడుతున్న పాపరూపాన్ని కంటికి కనిపించినంతదూరం చూస్తు కూచున్నాడు ఆనందరావు. తనరూపం ఒక్కసారి చూసుకున్నాడు. తనలో ఒక్కసారి చిరునవ్వు నవ్వుకున్నాడు. పూర్తిగా అస్తమించిన రవిబింబంతోపాటు ఆశ అస్తమించింది. మరుక్షణంలో ముభావ విచారరేఖలలుము కున్నాయి. 'ప్రేమ, అపనిందలు, అవమానం, దరిద్రదేవత కంగరక్షకులు గాబోలు. మాణిక్యంలాంటి మనస్సును అస్థిపంజరాలన్నిటితో దాచావు కాని ఉండవలసినచోట ఎందరికీ ఎందుకుంచలేదోయి!' అనుకున్నాడు ఒక్క నిట్టూర్పు విడుస్తూ. మోకాళ్ళు రెండు దగ్గిరగాచేర్చి వొంచినతల ఆనించి, అదోముఖంగా ఆలోచిస్తున్నాడు ఆనందరావు. దాపుకు వస్తున్న ప్రతి అల 'హ్యాండ్రెడ్స్, ఎంతకయినా తగుదురు' అన్న ధ్వని నాతని చెవుల్లో వేయి కంఠాలలో పూరించి తిరిగి పోతోంది. ఆతని తల తిరిగిపోయింది. కళ్ళు చీకట్లు కమ్ముతున్నవి. తలఎత్తి నురుగులు క్రక్కుతున్న సముద్రంవైపు చూచాడు. లేస్తూన్న ప్రతి అల ఆతని నాహ్వానించింది. లేచి నీళ్ళవైపు సాగాడు. సముద్రపు ఆవలి అంచున రెండుమూడు బారల ఎత్తున మిలమిలా మెరుస్తున్న పెద్ద నక్షత్రం ఆగవోయి అన్న ట్లనిపించింది. తిరిగి ఇసుకలో కూలబడ్డాడు. మరల కళ్ళకు చీకట్లు కమ్ముకున్నాయి. నల్లటి తెరమీద తెల్లటి రూపాలు పొడగట్టినవి.

యుద్ధం పుణ్యమా అని మైకా గనులమీద అధికలాభా లార్జించిన రత్నం కంపెనీ యజమాని రావుబహదూర్ వెంకటరత్నంగారిది ఒక మోస్తరు బంగళా. రంగురంగుల పూలచెట్లతో, విశాలమైన ఆవరణలో, గేటుదగ్గర ఒక పెంపుడు కుక్కతో, రంగు అద్దాల కిటికీలతో రామణీయకంగా ఉంది. యుద్ధం ఇచ్చిన యాభై వేల లెక్క సంపాదించి తెచ్చిన సరంజామాలో గవర్నరుతోటి కరచాలనం ఒకటి, రావుబహాదూర్‌గిరి రెండోది. రావుబహాదూర్ బిరుదు రాకముందే, స్వార్జితంతో శ్రమపడి కట్టించుకున్న ఆ బంగళా, తరువాత ఆయనకు ప్రాప్తించిన హోదాకు దాదాపు సరిపెట్టుగానే ఉంది. అయినా భార్యసలహామీద, దానికే కొన్ని మార్పులుచేసి ఆత్మతృప్తి జెందాడు. అదే ఆవరణలో నాలుగయిదు చిన్నడాబాలు, కంపెనీలో పనిచేసే ముఖ్యోద్యోగులకోసం కట్టించాడు. ఆడాబాల పక్కనే ఒక కారుషెడ్డు. దానిప్రక్కనే తోటకాపరి చిన్న కుటీరం ఉన్నాయి. బంగళా కో సూరు గజాలదూరంలో ఉన్న మొదటి డాబాలో, ముప్పై సంవత్సరాలక్రితం ఆనందరావు జన్మించాడు. యజమాని వెంకటరత్నంగారి ముఖ్యగుమాస్తాల్లో అతి ముఖ్యుడుగా ఆనందరావు తండ్రి ప్రభాకరం పేరుబడ్డాడు. దాదాపు ఆంతరంగిక సలహాదారుగా ఎల్లవేళలా యజమానిని నీడలా అనుసరిస్తూ రోజంతా బంగళాలోని ఆఫీసులోనే ఉంటూండేవాడు. ఆనందరావు పుట్టిన మూడేండ్లకి రావుబహాదూర్‌గారికి లేకలేక ఒక్కగానొక్క కూతురు శాంత జన్మించింది. తప్పటడుగులు వేసేనాటినుంచి, ప్రాయం వచ్చేవరకు ఆనంద్, శాంతలు అద్దం, నీడల్లా చరించారు. బంగళాలో బొమ్మలపెళ్ళిళ్ళ ఆటలనుంచి, యౌవ్వనోదయంతో, సిగ్గులు చిందులు త్రొక్కుతూ, చూపుల్లో శృంగారం తొలకరించువరకు ఎవరి ఆటంకములులేక రోజులు జరిగిపోయాయి. పుట్టింది పేదకుటుంబంలోనయినా, శాంత సందిట పెద్దవాళ్ళ యిళ్ళలోని మర్యాదలన్నీ కొద్దోగొప్పో ఆనందరావు ఆవగాహన చేసుకున్నాడు. ఊళ్ళో హైస్కూల్లో ఆనంద్ స్కూలుఫైనలు, శాంత అయిదోఫారం పూర్తి జేశారు. కాలేజీలు తెరిచేరోజులు సమీపిస్తున్నందున, ప్రభాకరం యజమాని సహాయంకోసం మాటపొంది కుమారుని పట్నపు చదువు గురించి కలలుగంటూ సన్నాహాలు చేసుకుంటున్నాడు. ప్రాయం వచ్చినా అల్లారుముద్దుగ పెరుగుతున్న దవటాన తల్లిదండ్రుల అజమాయిషీ అంతగా లేనందున, శాంతకు యువకుడయిన ఆనంద్‌తో చనువుగా మసులుకునేందు కేలాంటి అభ్యంతరాలు కలుగలేదు. ఊహ తెలిసినప్పటినుంచి ఒకచోట తిన్నారు, ఒకచోట ఆడుకున్నారు పాడుకున్నారు. తనువులతోబాటు, హృదయలతలు కాలానుగుణ్యంగా పెరుగు

తున్నవి. దాగుడుమూతల్లో, జంట ఉయ్యాలల్లో ఒకళ్ళ కౌగిట్లో మరొకరు పరవశ్శు త్రొక్కి కేరింతాలు కొట్టినరోజులుపోయి. యవ్వనవసంతంతో, హృదయలతలు సిగ్గు మొగ్గలు తొడిగి, శృంగారచేష్టల బంగారు పూలు పూస్తున్న రోజులు. ఒక చూపు, ఒక ధ్వని, ఒక స్పర్శ-ప్రతి ఒక్క కదలికలో ఒక నూతనానుభూతి ఆనందం తొంగి చూస్తున్నవి. కాలమనేగాలికి ఎదుగుతూ ఊగుతున్న రెండు జాజితీవలు, యౌవన భావోద్రేకపు పెనుగాలికి ఎటు వాలిపోతాయో ఎవరుచెప్పగలరు? అశనిపాతంవలె అష్టిగోడలు వెలిసి ఆ జీవ లతలను హతమారుస్తాయో? తీవలయముకొని పుష్పించి ఫలించులాగున ఆనందవాష్పాలు ఆశీర్వదిస్తాయో!...

పట్నం ప్రయాణం రెండురోజులుందనంగా ఒక సాయంత్రం మామూలుగా షికారుగా ఆనంద్ కాంతితోపాటు గనులవైపు బయలుదేరారు. ఒకవైపు పంట కాలువ. మరోవైపు మనిషిఎత్తున పెరిగి జొన్నంటూన్న నిరిపితోటలగుండా మూడు వారగు పల్లాంగుడు నకిచినిగాని మైదానగనులు చేరరు. పచ్చగడ్డి మధ్యన పాపిటలా ఉన్న కాలిబాటన, ఓనిరాగంతీస్తూ ఆనందరావు మెల్లిగా కాంత ననుసరిస్తూ నడుస్తున్నాడు. గాలికి ఊగుతున్న వరిపిలెల్ల సంగీతం వింటూ, కాలువనీళ్ళమీద మెరుస్తున్న పసిడి సూర్యుని బంగారు కిరణాలను పరవశంతో పరికిస్తూ కాంత సాగిపోతున్నది. రెండడుగుల దూరంలో చిన్న దుబ్బుల మధ్యనుంచి జరజరా కాలువవైపు జరిగిపోతున్న పామును చూచి. వెర్రికేకవేసి తప్పుకోబోయి తూలిపడబోతున్న కాంతను, ఆనందరావు ఆత్రంతో చేతుల్లో పొదివిపట్టుకున్నాడు. కాని ఆ అదటుకు, బాటప్రక్కనే ఇద్దరూ పచ్చికలో కూలబడ్డారు. 'కాంతా, కాంతా' అంటూ నుదిటిమీద, కణతలమీద, మెల్లిగా దుద్దినమీదట, ఒకటి రెండు నిముషాలకు కాంత కళ్లు తెరిచి చూచింది. 'నీళ్ళపాముకే ఇలా భయపడితే ఎలా కాంతా' అంటూ వెంపను మెల్లిగా నిమురుతున్న ఆనందరావు ఒళ్లో అలానే ఉండి అతని కళ్ళల్లోకి చూస్తోంది కాంత. ఉప్పెన తప్పిపోయిందిగాని, మరో నూతనోద్వేగం నరనరాల విద్యుత్తులా ప్రవహించినట్లయింది. చిరు చెమటలు పట్టిన కాంత సర్వాంగాలు చల్లని గాలికి ఝల్లుమన్నాయి. ఉత్తేజంతో ఉడుకెత్తిన ఆమె హృదయంలో ఏవో ఉద్రేక భావాలు ఊగిపోయినవి. రెండు చేతులతో ఆనందుని ముఖం దగ్గరపాతీసుకుంది. అర్ధ నిమీలిత నేత్రాలతో, ఆనంద తన్మయత్వంలో ఆమె అధరాలు పులకరించాయి. ఆమె తలలోని సంపెంగపూలు గుప్పున వెదజల్లిన పరిమళంతో ఆనందరావు మెదడు మత్తెక్కిపోయింది. అంతరాంతరాలులేని ఆనందమయ జగత్తులో ఆ అనురాగమూర్తులు లాదరికి చేరారు. పరిసరాలు, పరిస

యాలు, భావనలు, ప్రోదిచేసిన ప్రణయలత వారి హృదయాల నలా దరిజేర్చింది. అపురూపంగా ఎదిగిన భాగ్యవంతులబిడ్డ, అధరువుగోరి మరో అయ్యవంచన జేరిన అభాగ్యుని బాహువల్లరిలో పొంగిపోవుటయా! స్వప్నవీథుల్లో స్వైర విహారం జేసింది కాంత ...నదులూ, సంద్రాలు, కొండలు, కోనలు, ఖండాలు, దాటిపోతూ, ఝుంఝూమారుతాన్ని సహితం చీల్చుకు పోయే జెట్ ప్రొపెలర్లా ఆమె భావ స్రవంతి పరుగులు తీసింది.

మైకా వ్యాపారంలో అనుపానులు తెలుసుకునేందుకుగాను అమెరికా యూరప్ దేశాలు చుట్టివచ్చిన ఆనందరావు పట్నంలో నాన్నగారి బంగళాలో మకాం వేశాడు. విశాలమైన షామియానాలో వేదికల మధ్య తమ వివాహం అతి వైభవోపేతంగా జరిగిపోయింది. పనుల ఒత్తిడివల్ల నాన్నగారు పట్నం వదలి వెళ్ళారు. హనీమూన్ రోజులు ఆనందంతోగడుపుకున్నారు. ప్రకృతి సౌందర్యం జుర్రుకుంటూ ఎన్ని గంటలు ఓడలో ఏకాంతంగా వెళ్ళుతున్నారో ..అలలలో ఓలలాడాయి. ఆకాశంలో అనురాగం వెల్లివిరిసింది. ఆ ఆనందమయ జగత్తు అమరానుభూతులు; అజరామరమైన ప్రేమ అపార స్వర్గలోకం—ఆమె మనో దర్పణంలో భావవిహంగాలు పరుగులెత్తాయి .అనంతాకాశంలోకి తేలిపోయి సోలిపోయాయి. ఆనందరావు చేతుల్లోనుంచి ఆ దివ్యానుభూతినుంచి. దివినుంచి భూమికి దిగివచ్చిన దివ్యసుందరిలా కాంత మెల్లిమెల్లిగా తేరుకున్నది. బాగా చీకటిపడ్డట్టుంది. ప్రశాంత ప్రకృతిని చీల్చుకుంటూ సరిపిచెల్లి సంగీతం. పంట కాలవ నీటి గలగలలు ప్రస్ఫుటంగా వినిపిస్తున్నాయి. సిగ్గుతో చిన్నారి పాపలా ముకుళించింది కాంత హృదయం. 'పొద్దుపోయింది వెళదామంటే, కాంతా' అన్నాడు ఆనందరావు. బంగళాలోపలి గేటువద్ద కాపున్న సీమకుక్క ఎవరువారన్నట్లుగా 'భౌంయ్యు' మన్నది. ఆనందరావు హస్తం మూచూచి అది ఊరుకున్నది.

* * *

ఆనందరావు పట్నం చదువుకు ప్రయాణమైనాడు. పెట్టె, బెడ్డింగులు బండిలో వేసి ప్రభాకరం కుమారుని తీసికొని యజమాని ఆశీస్సులందేందుకై బంగళాకు వెళ్లాడు. కాంతకు, ఆవిడ తల్లిగారికి చెప్పి వచ్చేందుకై ఆనంద్ మేడమీదకువెళ్లాడు. తెల్లటి జార్జెట్ చీర, రోజాజాకెట్ ధరించి, వాలుజడలో సన్నజాజులు తురుముకుని, నిలువుటద్దంముందు నొసట కుంకుమ దిద్దుకుంటున్నది కాంత. ఆనంద్ ఆవిడ గదివద్దకు వచ్చేసరికి ముగ్ధమోహన సౌందర్యమూర్తిని. మూర్తీభవించిన కాంతమూర్తిని తననుంచి దూరం చేసోంది తన చదువు. కాని తన బతుకు

తెరువుకోసం చదువుకు వెళ్ళకతప్ప దనుకున్నాడు ఆనందరావు. మనసులో రేగుతున్న మహా సంక్షోభాన్ని తమాయించుకుంటూ 'శాంతా, మరినేను వెళ్ళొస్తా మరిచిపోవుగదా ?' అన్నాడు. కళ్ళనీళ్ళు నింపుకుంటూ 'ఆనందంలేని శాంతజీవితం అసంభవమని ఎన్నిమార్లు నానోట చెప్పించాలని' అంది శాంత రుద్ధకంఠంతో. పాలబుగ్గల పసిపిపాపల చేతుల్లా ఉన్న శాంత చేతిని అందుకుని ముద్దిడుకుని, ఒక్కసారి నిట్టూర్చి వస్తానంటూ ఆనంద్ వెళ్ళి బండిలో కూర్చున్నాడు. బండి కదలిపోతున్నది. మేడమీద వరండానుంచి కనులకు చూడగల శక్తి ఉన్నంత వరకు చూచింది శాంత. ఉప్పొంగి ఉరకలు వేస్తున్న ఉద్వేగాన్ని ఆపుకోలేక ఒక్క బిగిని గదిచేరి తలగడాలో ముఖం దాచింది. ఊహ తెలిసిననాటినుంచి ఒక్కక్షణం ఎడబాటులేక గడిపిన జీవితాలకీ తాత్కాలికపు ఎడబాటు సహితం ఓర్చుకోగల శక్తి ఎక్కడుంటుంది ? పీకొక్కలంతటి సంతాపయుత సన్నివేశం మరొకటి ఉండదట ! కోయిలనుంచి పాటను, మేఘంనుంచి నీటిని, పూలనుంచి రేకులను వేరుచేస్తే వాటి బ్రతుకుల్లో మాధుర్యం మిగిలేక్కడ ?

గతుకుల బాటల్లో పడి క్రమం తప్పక కాలచక్రం దొర్లిపోయింది. ఇంటరు పరీక్షను వ్రాసి సెలవుల్లో ఇంటికి బయలుదేరాడు ఆనందరావు. గాలివానకు రైలు మార్గం గండ్లుపడి ఒకరోజు ప్రయాణం ఆలస్యమయింది. కొద్దిరోజుల తర్వాత ప్రకటింపబడ్డ ఫలితాల్లో ఫస్టుక్లాసులో నెగ్గాడు ఆనందరావు. తండ్రి ప్రభాకరం సంతోషం మిన్నుముట్టింది. యజమాని వెంకటరత్నంగారితో కుమారుని చదువు సాగింపకై ప్రస్తావన చేశాడు. చూద్దాంలే అన్న సమాధానంతో తృప్తిపడింది పితృహృదయం. కుమారుని భవిష్యత్తును గురించి ఏవేవో కలలు గన్నాడు. కాని కటికదైవం ఓర్చుకోలేకపోయాడు. గదిలో ఆరాధించిన ఆశలు విరిగిపడి అసువులు బాసిన పదిమంది జనంతోబాటు ప్రభాకరం పుణ్యపదం చేరాడు. అంతటితో ఆనందరావు కుటుంబపు అవ్యవస్థని కపిదు లేవ్వద్దాయి. కుటుంబభారం అతని నెత్తిమీద పడింది. ఇక సరస్వతీదేవి సాక్షాత్కారం దూరమయింది. తండ్రి స్థానంలో తను నిలబడక తప్పిందికాదు. ఆశల అడుగంటి ఆనందం అస్తమించిన బ్రతుకుతో రోజులు దొర్లిస్తున్నాడు.

• • •

హైకోర్టు పనిమీద పట్నం వెళ్ళి తిరిగివస్తూ, చిన్ననాటి స్నేహితుడు, హైకోర్టు అడ్వకేటు అయిన వెంకట్రామయ్యగారితో, తన కుమార్తె వివాహం గురించి ప్రస్తావించి వచ్చాడు వెంకటరత్నంగారు. వరుడు కృష్ణారావు పచ్చయిప్ప

కళాశాలలో సైకాలజీ లెక్చరర్. సరళహృదయుడు. అని వివరాలు యావత్తు చెప్పి కుమార్తె శాంత మనసు తెలుసుకొమ్మని భార్యమీద భారం వేశాడు రావుబహాదూర్ వెంకటరత్నం. తొమ్మిదిమాసాలు మోసి, కని పెంచిన తల్లితో దాపరికం లేకుండా తన మనోభీష్టం వెల్లడించింది శాంత. రావుబహాదూర్ సతీమణి మనస్సు చివుక్కు మన్నది. ఇంతలోనే తల్లి హృదయం తానున్నానని ముందుకు వచ్చింది. ఒక్క చోట పుట్టి, పెరిగి, ఆడిన ఆ చిలుకగోరింకల జీవిత దృశ్యాలు ఆ తల్లి కళ్ళలో మెదిలాయి. ఆ మాతృ హృదయానికి మరి అడ్డుచెప్పే శక్తి లేకపోయింది. హోదా, అంతస్థులు ఓడిపోయాం అన్నవి. సమయం వచ్చినప్పుడు తండ్రికి చెప్పవలసిన సమాధాన పాఠం దగ్గర ఉంచుకుంది శాంత. శాంత మనస్సులోని భావం తెలుసుకున్న రావుబహాదూర్ రెండుమూడురోజులు దీర్ఘంగా ఆలోచించాడు. సామదానభేదాంతోనే సర్వం చక్కబెట్టవచ్చునే అని అంచనా వేసుకున్నాడు. గనుల్లో పని తనిఖీకని ఆనందరావుని వెంటబెట్టుకుని ఒకనాడు బయలుదేరాడు. దారిలో "ఆనంద్. అమ్మాయికి పట్నంలో మంచి సంబంధం చూచి వచ్చానోయ్. వరుడు నా స్నేహితుని కొడుకే, కాలేజీ లెక్చరర్" అని అంటూ అతని ముఖ కవళికలు చూచీ చూడనట్లు పరికిలిస్తున్నాడు. కాళ్ళక్రిందనున్న భూమి బ్రద్దలై ఒక్కమారుగా అధోలోకాల్లోకి కూరిపోయినంత పని అయింది ఆనందరావు పరిస్థితి. ఎదుట యజమాని నోటినుంచి వెలువడ్డ ఆ లావాలాంటి వార్తతో అతని హృదయస్ఫుటాలు కాలిపోయాయి. రక్తం నల్లగా గడ్డ కట్టుకుపోయింది. కొంత సేపటి వరకు సర్వేంద్రియాలు పనిచేయటం మానుకున్నాయి. అయినా మెల్లిగా తనను తాను సంబాళించుకుని. "శాంత అభిప్రాయ మేమిటో తెలిపిచ్చారుగాదు" అని ఎదురుప్రశ్న వేశాడు. "దాని ముఖం. దాని బాగోగులు. నాకంటె దాని కెక్కువ తెలుసంటావా" అన్నాడు వెంకటరత్నం. ఇమవుడా ఇక ఆ విషయం గురించి మరి మాట్లాడలేదు. ఆనందరావు ముఖ భంగిమలు యజమాని గమనించాడు. యజమాని మనోభావాలు ఆనంద్ గుర్తించాడు. గనులవద్ద పని ముగించుకుని బంగళాకు చేరారు.

ఆనాటి రాత్రి ఆరుబయట వెన్నెలలో చందమామను చూస్తూ పడుకున్నాడు ఆనందరావు. అతని మానసిక పథంలో ఆలోచనలు గుర్రాల్లా పరుగెత్తుతున్నాయి. శాంత ఇంతలోకే తనను మరిచిపోయిందా? లేక తండ్రి బలవంతం మీద తప్పని సరి అయి ఊరుకుందా? ఏమో అందాలరాణి. అగర్భ శ్రీమంతురాలు; చంచల చిత్తులు స్త్రీలు. వారి హృదయ కావ్యాలది నారికేళపాకం గదా। చ. ఛ. తనశాంత

నలా అనుమానిస్తే తనకు నరకం తప్పదు. మరి, యజమాని పూనికతో బలవంతపు మాఘస్నానమా? కావచ్చు. ధనం, అధికారం, అహంకారం - హుంకరించి నపుడు మానవత్వంలో మార్దవత్వానికి స్థానమెక్కడ. ఆభిజాత్యం చేయించలేని పనులేమున్నాయి? గుండెగుండెకూ మధ్య అగాధాన్ని సృష్టిస్తుంది. మనిషినీ, మనిషినీ నక్షత్రాన్నీ. నక్షత్రాన్నీ వేరుచేస్తుంది. ప్రాణాలనుంచి దేహాల్ని వేరు చేస్తుంది. వాటి అంతిమ ఫలితాలతో దానికి పనిలేదు. అయినా కాంత నడిగి అన్ని విషయాలు తెలుసుకునేలోగా తన కెందుకీ ఆత్రుత. అనుకుంటూ మరుగుతున్న హృదయాన్ని దిండుకు హత్తుకున్నాడు.

వ్యాపారపు పనిమీద వెంకటరత్నంగారు వైజాగ్ వెళ్లాడు. సాయంత్రం వేళ వెనకవైపుతోటలో జామచెట్టుక్రింద రెండు పిచ్చుకల సరాగాలు తిలకిస్తూ కూర్చుంది కాంత. ఇంతలోకి మరో మగపిచ్చుక వచ్చింది. మొదటిది దానిని తరుముకుంటూ, రెండూ ఒకవైపుకు ఎగిరి పోయాయి. ఆడ పిచ్చుక అలానే, కిచ కిచలాడుతూ నేలను ముక్కుతో పొడుస్తూ, వెంగున ఎగిరి తిరిగి నేలమీద వ్రాలుతోంది. ఆఫీసు గదికి తాళంవేసి అనంతరావు అలా చల్ల గాలికి తోటవైపుకువెళ్ళి, అక్కడ కూర్చున్న కాంతను చూశాడు. "కాంతా, ఏమిటో దీక్షగా ఆలోచిస్తూ కూర్చున్నావు. రాబోయే వైభవాల్ని. రాబోయే పట్టువాసాల్ని గురించా?" అంటూ తనూ కూర్చుంటూ, "మీనాన్నగారు తన స్నేహితుడి కుమారుడికి, కూతురినే దానం చేస్తుండగా, నీ చిన్ననాటి స్నేహితుడి చెవిలో అక్షరాన్ని వేసేపాటి దయ నీకు లేదా" అన్నాడు అనంతరావు. "ఏ శ్లేషార్థాలు నాకు తెలియవు బాబూ. చంపక అదేమిటో చెప్పరా" అంది కాంత. "ఇంకా శ్లేషించేదు. అర్థంలేదు. అన్నీ అయిపోయాయట. శ్రీకృష్ణారావుగారి పత్ని వైనాకయినా పత్నిగా పేరు మార్చడం మాత్రం మరిచిపోకు" అన్నాడు తిరిగి అనంత్. అతనిమాటలలోని కాంత కర్థం కాలేదు. గుచ్చిగుచ్చి అడిగి అసలు విషయాలు తెలుసుకున్నమీదట కాంత తోకత్రొక్కిన త్రాచులా లేచింది. తల్లితో తన మనస్సు విప్పిచెప్పిన వివరమంతా ఏకరువు పెట్టింది. అనంతరావుకంతా అర్థమయింది. రావుబహదూర్‌గారి చదరంగపు ఎత్తు. కాని ఏం చేయగలడు? దారితెన్నూ లేని తమ బ్రతుకు లాయన చేతిలో చదరంగపు పావులు. ఆయన ఉంచినగళ్ళు దాటటానికి కాస్కారంలేదు. ఇక పాపం కాంతమటుకేం చేయగలదు? తమపాలిట విధివిలాసం అంతవరకే గాబోలనుకున్నాడు. కళ్లెం ఒదులుచేసిన గుర్రంలా పరుగిడుతోంది కాంతమనస్సు. కుల గౌరవం ప్రతిష్ఠ అను కొలబద్దలతో. కన్నుకూర్మి అయినా లేక కంఠం నులుప

ప్రయత్నించే తండ్రి కేమని చెప్పగలదు? ఆయన స్వభావం బాగా తెలుసు. పట్టుదలకోసం రక్తసంబంధాలనుగూడ లెక్కచేయని పరిస్థితులెన్నిటినో విన్నది. ఈ ప్రపంచంలో ఆయన దృష్టిలో జీవితపరమావధులు పదిమందిలో గౌరవం. ప్రతిష్ఠ. హోదా. అలా అనుకున్నా, ఏనాడో తనసర్వస్వం అర్పించుకున్న ఆనంద్‌ను తను వివాహమాడితే వచ్చే గౌరవలోప మేమిటో ఆమెకు తెలియడం లేదు. నిజమే. ఆనంద్ తమ అంత భాగ్యవంతుడు కాకపోవచ్చు. కాని భార్యకింత కలోగంజో తనతోపాటు పడవేసే శక్తిలేదా? తండ్రి కోపగించుకున్న కారణంగా కట్టుబట్టలతో బయటకు వచ్చినప్పుడు ఆయన రావుబహాదూర్ వెంకటరత్నంగారు గాక, ఒట్టి వెంకటరత్నమేనే. ఏదో ధనవంతుడు దర్జాగా చూడబట్టి పదిమాటలు సంపాదించుకున్నంతమాత్రాన, మానవత్వాన్నే మరచిపోతే ఎలా? సంతానంమీద అనురాగం పేరుతో, వాళ్ళ స్వప్నానికి కాల ఘాతుకమే తల్లిదండ్రులు చేయాలి? ప్రేమ పేరున చలామణీ అయే అధికారదాహం రాక్షసత్వం గాక మరేమిటి ఇది? అడిగి ఉండే ఆ అధికార దాహానికి, అంగబలం అర్థబలం తోడయితే. ఇక మానవత్వంలో కారుణ్యానికి తావెక్కడ? స్త్రీత్వానికి చోటెక్కడ? అలాంటి పాషాణ ప్రవృత్తులందానవులకు లోనై ఎన్ని ప్రాణాలు ప్రపంచంలో నిత్యమూ అంతమవుతుంటాయోగదా! హృదయాంతరంలోని నిర్వేదాలను, బాహ్యప్రకృతిలోని నిశ్శబ్దాయలు తోడుగా ఇప్పుడూ లేచి బంగళావైపు వెళ్లింది.

వివాహ ప్రయత్నాలకు నాందిగా ప్రెస్ వారిని పిలిపించి శుభలేఖల కైన వివరిస్తున్నారు వెంకటరత్నంగారు. ఆనందరావు బయట ఆఫీసు గదిలో లెక్కలు రాస్తున్నాడు. ఆవేదన. అసహ్యత. అవమానం ముప్పిరిగొన్న ముఖంతో కాంత చరచరా మేడమీదినుండి దిగివచ్చి ముక్తసరిగా, "నాన్నా, ఈ వివాహం నా కిష్టంలేదు" అన్నది. 'కన్న తండ్రిని నేను. కష్టసుఖా లెరుగని ప్రాయంలో నువ్వు నాకు చెప్పేదేమిటిలే' అన్నా నిర్లక్ష్యంతో ప్రెస్‌వారితో పనివిషయం గురించి మాట్లాడుతూనే ఉన్నారు. "మీతోనే చెప్తా. నా కంఠంలో ఊపిరి ఉండగా ఈ వివాహాన్ని కొప్పుకోను" అంది కాంత ఉక్రోషం ఉట్టిపడుతున్న కంఠ స్వరంతో. "కాంతా, పిచ్చి ఆవేశాలకు లోనయి, నూరేళ్ల బ్రతుకు పాడుచేసుకునేందుకే తండ్రి సహించగలడు? నీ మంచి చెడుగు లాలోచించేపాటి తెలివితేటలు నాకు లేవంటావా? మనస్సును వృథాగా పాడుచేసుకోకు. కృష్ణారావయినా అందగాడు. ధనవంతుడు. బుద్ధిమంతుడు. అన్నిటికంటె మన హోదాకు తగ్గ కుటుంబంలో జన్మించాడు. ఇంకేంగావాలి కాంతా" అన్నా డతను. "అవన్నీ కాదనటం లేదుగా. మనస్సుమ

ఏనాడో మరొకరికి అంకితం జేసుకున్నాను. ఆ వ్యక్తిలోని ఏ గుణం నన్నా ఆకర్షించిందో తెలియదు. హృదయంలేని, ఈ శవ సమానమైన శరీరంమీద కన్నందుకు మీ కధికారమున్నా. కనికరించి వదిలేయమని వేడుకుంటున్నాను అంది శాంత, కళ్లలో నీళ్లు గిర్రున తిరుగుతుండగా. "పిచ్చి పిల్ల, ఇప్పుడు నేనే జెప్పినా నీకు తెలియదమ్మా. ఒక్కగా నొక్క కూతురు వైనందుకు ఒంటరిపాట భరించలేవనే భావంతో, చిన్నతనంలో ఆ దౌర్భాగ్యునితో తిరగనిచ్చినంత మాత్రాన, జీవితంలో ఒక గౌరవ స్థాయిలో బ్రతకాల్సిన నిన్నా బికారికి ఇవ్వట నికి, నా ప్రాణం పోయినా ఒప్పుకోననుకో. ఆ, ఏమిటో వెర్రి. మనస్సులు అం తాలు చెయ్యడం. అవేం కావ్యాలా, గ్రంథాలా ?" అన్నాడు రావుబహాదూర్ అం తేలికగా. తండ్రీ కూతుళ్ల సంభాషణ వింటూ, పని ప్రక్కకు బెట్టిన ఆనందరావు మనస్సులో అనుకున్నాడు.... "ఎక్కసంగానైనా నిక్కం పలికాడు వెంకటరత్నం గారు. మనస్సు; నిజమే అది కావ్యంగాదు, గ్రంథం కాదు, పురాణం కాదు గిరాణం కాదు. వర్ణనాతీతమైన పరమాత్ముని సృష్టిలో పవిత్రమైన ప్రథమాంగం ఒకరికి లొంగదు, అందరినీ ఆకిస్తుంది. ఏ క్షణాన, ఏం జూచుకుని, ఎటుపైపో పోతుందో ఎవరికీ తెలియదు. నవరసాలు నాట్యంచేసే నవరత్నఖచిత వేదిక అది అప్సరసలను అనాకారుల కందిస్తుంది. కటిక కసాయి హృదయాలకు కారుణ్య మూర్తులను కన్యాదానం చేస్తుంది. మేడలు మిద్దెలు దాటించి పాడుబడ్డ కుటీరాలక పరుగు లెత్తిస్తుంది. గుడిసెలలోని వారిని గద్దెల మీదకు జేరుస్తుంది. ఈ భౌతిక శరీరాల్లో భద్రంగా దాక్కున్నా, పరమయోగులను సైతం పది చెరువుల నీళ్ల త్రాగించే సర్వ శక్తియుతమైన సమ్యగ్జ్యోతి. నిజమే, అదేం తాళపత్రాల మీది గ్రంథం కాదు, కాగితాల మీది కావ్యంగాదు. ఆశించకపోయినా అనుపమ సత్యం వచించా" డనుకున్నాడు. ఇక ప్రయోజనం లేదనుకున్న శాంత బిక్క మొహంతో వెక్కిళ్ళుపెడుతూ ఒక్క పరుగున గదిలోచేరి దిండులో తలదూర్చి వాపోయింది. ఆనందరావు కేవిధంగాను కలుగజేసుకునేందు కాస్కారం లేకపోయింది. రావు బహాదూర్ గారన్నట్లు, బ్రతుకు కోసం పెద్దల పంచన పనిపాటలు చేసుకునే ఒక బికారి. హృదయం ఉండగూడని ఒక వ్యధిత జీవి. కనికారం, కారుణ్యాలకు నోచుకోని ఒక కష్టజీవి. అతని అనురాగాల కవధు లతనే ఏర్పరచుకోవాలి. ఒక నిట్టూర్పుతో నిరాశను హృదయాగాథంలోకి నెట్టివేసుకున్నాడు........

కష్టారావుతో శాంత వివాహం అయిదురోజు లతివైభవంగా జరిపించి, రావుబహాదూర్ గుండెలమీదినుంచి పెద్ద భారం తొలగించుకున్నాడు. ఆనంద

విహీనమైన శాంత శరీరాన్ని కృష్ణారావుకు కన్యాదానం చేస్తున్నప్పుడు, కన్యా దాతలందరిలాగానే అతని కళ్ళంట రెండశ్రుకణాలు రాలాయి. ఆ అయిదురోజులు పెద్ద ముత్తైదువులు ఏ అలంకారాలుచేస్తే అవన్నీ గంగిరెద్దులా భరించింది శాంత. మూగగోవుకుమల్లె పురోహితుని మంత్రాలకు మూతినాడించింది. కీలు గుర్రంలా కల్యాణ క్రతువులో క్రమందప్పక కర్తవ్యాన్నాచరించింది. కాని ఆ శుభఘడియల్లో జీవితంలోని ఆ మధురక్షణాల్లో, శాంతకళ్ళలో ఆనందరేఖలు వెల్లివిరియలేదు. సంతోష తరంగాలు తాండవించలేదు. ఏమైతేనేం వివాహం అతివైభవంగా, జమీందారీ ఫాయాలో జరిగిపోయింది. కృష్ణారావుగారి ధర్మపత్ని హోదాలో శాంత అత్తవారింటి కెళ్ళింది. పరిమితిలేని బాధాభరితమైనహృదయం చేష్టలుడుగుతుంది. పరాధీన హృదయమైన శాంతకంకాళానికి, ఇప్పుడు కాలకృత్యాలు. భోజన పానీయాలు, ఒక్కటేమిటి, ప్రతిపని పనిమనిషి దర్శకత్వంలేంది జరగటంలేదు. క్రొత్తయింటి కాపురం గనుక కొంచెం బిడియపడుతోందేమో ననుకున్నాడు కృష్ణారావు. సహజంగా సరళస్వభావి, సహృదయుడు, పైగా సైకాలజీ లెక్చరర్ అయిన కృష్ణారావు, భర్త అధికారం చెలాయించడాని కింకా మొదలు పెట్టలేదు. కాలం గడిచిన కొద్దీ అన్నీ వాటంతటవే చక్కబడతాయిలే అనుకున్నాడు. రోజు లిలా దొర్లిపోతూనే ఉన్నాయి. కాని శాంత పరిస్థితిలో ఏమీ మార్పు రాలేదు. పైగా రోజురోజుకూ రూపం దిగనాసిల్లి పోతోంది. అతని కిదంతా అయోమయంగా ఉంది. మామగార్ని పిలిపించి మాట్లాడితే ప్రయోజనం ఉంటుందా అనుకున్నాడు. తిరిగి అంత కొంప మునుగుకుపోయే ప్రమాద మేముందిలే అని సంబాళించుకున్నాడు.

ఒకరోజు సాయంత్రం కాలేజీనుంచి వచ్చేసరికి, పనిమనిషి రంగమ్మ, రెండు కవర్లున్న శాంత చేతిసంచిని కృష్ణారావుకిస్తూ "అమ్మగారు మీరొచ్చాక ఇది మీకిమ్మన్నారు. మధ్యాహ్నం భోజనంకూడ చేయకుండ ఎటో వెళ్ళారు. ఇంకా తిరిగి రాలేదు" అంది. అతను సంచిలోని కవర్లు బైటికి తీశాడు. ఒకదాని మీద "యజమాని కృష్ణారావుగార్కి" అని, రెండోదానిమీద "అనుమతితో ఆనందరావుకు" అని ఉన్నాయి. తనపేరిట కవరువిప్పి చదువుకున్నాడు. "భర్తగార్కి నమస్కృతులు. చదువుకున్నవారు. నన్నపార్థం చేసుకోకండి. చిన్ననాటినుండి ఒకచోట పెద్దవారమయి, పవిత్రమైన ప్రణయ లతతో బంధింపబడ్డ, ఒకే ఆత్మ, రెండు దేహాలనుండి ఒక ఖండాన్ని వేరుచేసి మా నాన్నగారు బలవంతాన మీ పాదాల మ్రోల పడేశారు. జీవితానికి, చుక్కాని యైన ఆత్మ

నేనాడో నా ఆనంద్ కంకితం చేశాను. శవరూపి యైన శాంతగా, మీ సహచరి ణిగా ఉంచి మీకేం సేవ చేయగలను ? మట్టి మట్టిలోకి చేరితే మరో జన్మలో నయినా, మనోభీష్టం సిద్ధిస్తుందనే ఆశతో వెళ్లిపోతున్నాను. ఆశీర్వదించండి. నన్ను నేను, కడకు మిమ్మల్ని మోసం చేయలేక, మీ వద్ద శలవు తీసుకుంటు న్నాను— అనుమతించండి. ఆనందరావుకు నా జాబు నందించండి— ఇదే నా అంతిమ కోర్కె— అభాగిని, శాంత."— రెండుమూడు మార్లు జాబు చదువు కున్నాడు కృష్ణారావు. మనః ప్రవృత్తు లెలా ఉంటాయో ఆకళింపుజేసుకున్న అధ్యా పకుడు. రెండు వేడి కన్నీటిబొట్లు రాల్చాడు. 'శాంత' అన్న చోట పడి, సిరా ఊరి, అక్షరాలు చెరిగిపోయాయి. పోలీసు స్టేషనులకు ఫోను జేశాడు, ఇలా ఒక స్త్రీ వెళ్లిపోయింది. ఆచూకి తెలిస్తే తన ఇంటికి పంపమని. మామగారికి, ఆనందరావుకు టెలిగ్రాంలు పంపించాడు. ఎలక్ట్రిక్ ట్రెయిను క్రింద పడి ఆత్మ హత్య చేసుకున్న శాంత భౌతిక శరీరానికి, తాళిగట్టిన నేరానికి అంత్యక్రియలు జరిపాడు. శాంత కడసారి కోరిక మేరకు, ఆనందరావుకు ఆమె వ్రాసిన జాబు నందించాడు. ఒణుకుతున్న చేతులతో జాబు తీసి చదువుకున్నాడు ఆనందరావు—

"ఆనంద్, ఆనందం లేని శాంత జీవితం అసంభవమని ఎన్నోమార్లు నీతో అన్నానుగదూ. భవిష్యత్ సూచకంగా నా నోటంట అలా వచ్చిందేమో. వచ్చే జన్మలో నయినా భగవంతుడు మనల్ని కనికరిస్తాడేమో ? ఆవేదనతో నీ వెలాంటి అఘాయిత్యానికి పూనుకోవద్దని నా అంతిమ ప్రార్థన. నా ప్రార్థన పాలిస్తేనే నా కాత్మశాంతి. అంధురాలయిన నీ తల్లికి ఆఖరి ఘడియల్లో అన్యాయంగా శోకం కలిగించకు. ఆ కరుణామయికి నా కడసారినమస్కారా లందజేయి— నీ శాంత"— ఆనందరావు హృదయంలో అగ్నిపర్వతాలు బ్రద్దలైనాయి. నాసికా రంధ్రాలనుండి వేడి నిట్టూర్పుల లావాలు ప్రవహించి చివరి మూడక్షరాలను మసిజేసి మరీ పోయాయి. ఒక్క క్షణం అక్కడ ఉండలేకపోయాడు. కృష్ణారావుగారి వద్ద శెలవు తీసుకున్నాడు. రావుబహాదూర్ వెంకటరత్నం గారితో చెప్పి వెళదా మను కున్నాడు. ఆనందరావు ముఖం చూడగనే ఆతని ఆగ్రహాని కంతు లేకపోయింది. "స్కౌండ్రల్, ఎంతకయినా తగుదువురా. బంగారంలాంటి శాంత జీవితాన్ని బుగ్గిపాలు జేశావురా. ఛీ, ఈ జన్మలో ఇక నీ ముఖం చూపకు, పో" అంటూ కోటు జేబులోని నోట్ల కట్టనుంచి కొన్ని కాగితాలు తీసి ఆతని ముఖంవైపు విసిరి వేశాడు. ఈ ప్రపంచాని కంతా మేమే అధికారులం అన్నట్లు, చెల్లాచెదరుగా నేలన పరిచిఉన్న లెవాసీ నిండా పడి, గాలికి రెపరెప లాడుతూ ఆనందరావుని

అవహేళన చేస్తున్నాయి. ఆతని కళ్లంట ఆకాశగంగలా అశ్రుధారలు సాగినవి....

మోకాళ్లమీద వంచుకున్న తలయెత్తి, కళ్లు తుడుచుకుని చూచాడు. రావు బహాదూర్ రూపం ఎక్కడా పొడగట్టలేదు. గంభీరంగా రాజ ఠీవితో రొదజేస్తూ, తెల్లటి నురుగులు క్రక్కుతూ, తీరందాకా వచ్చి, తీరా దాటే శక్తిలేక తిరిగిపోతూ ఆహ్వానిస్తున్న అలలు మాత్రం కనుపించాయి.... ఖండిత జీవవల్లరిని కాలగర్భంలో కలిసిపోనీక కాలపాశంలా కట్టివేసింది, శాంత అంతిమ ప్రార్థన. ఆ అభాగిని ఆత్మశాంతికి, ఇంకా ఈ లోకపు ఈసడింపులు భరిస్తూ ఎన్నాళ్లిలా జీవితం గడపాలో ఆతనికి తెలియడంలేదు. అష్టమినాటి చందమామ, ఆనందరావు అవస్థ చూచి నవ్వుకున్నాడు. నవ్వి ఇంకా నష్టం చేస్తావు లేవోయి అన్న నిర్లక్ష్యంతో ఆనందరావు మెల్లిగా లేచి, ఒస్తూ పోతుండే ఒకటి రెండు కార్లు మినహా నిర్మానుష్యంగా ఉన్న బీచి రోడ్డున సాగిపోయాడు . .. . .



* తిరునాళ్లు * [13 వ పేజీ తరువాయి]

ఏడాదీ గిర్రున తిరిగిపోయింది. భగ్గునమండే ఎండలూ, వాటితోపాటే తిరునాళ్లూ మళ్ళీ వచ్చాయి. జానకమ్మకు గుమ్మడికాయలాంటి పిల్లాడు పుట్టనూ లేదు. ముసలమ్మ పుట్టెడుబెల్లం పాతిక కొబ్బరికాయలు కొట్టనూలేదు. యాత్రీకులుమాత్రం క్రిందటేడులాగే తండోపతండాలుగా అమ్మవారికి ముడుపులు చెల్లించుకోవటానికి వెడుతూనే ఉన్నారు.

"ఏమమ్మా, ఈసారి తిరనాళ్ళ కెళ్ళనల్లేనా?" అని పొరుగింటి సూరమ్మకాక్కా, యిరుగింటి అనసూయమ్మత్తా అడిగినప్పుడుమాత్రం "దానికేం పోనిద్దురూ! క్రిందటేడు వెల్లాం చాలదా ?" అంటూ తప్పించుకోజొచ్చింది. ★

★ దీపశిఖలు ★

—శ్రీ కనపర్తి

నీవు సౌందర్య దీ
పమును వెలిగించితివి
నే మిడుతనై మయూ
ఖము గోరి వచ్చితిని.

నీవు నను గాంచి, హ
స్తద్వయము సాచితివి
పిచ్చినాపని సమీ
పించి వీక్షించితిని.

నీవు జ్యోత్స్నలు
రువ్వినటు నవ్వితివి
నే చకోరమువోలె
చూచి చలియించితిని.

నీముఖము గంభీర
నీరధిగ మలచితివి
నీరవాననముతో
తీరమున నిల్చితిని.

నీకనుల నరమోడ్చి
నాకమును జూపితివి
నాకు నేనే మరచి
నాకోర్కె తెల్పితిని.

నీవు మూర్ధము వాల్చి
తివి మౌనమును బూని
నే నౌత్సుకతతోడ
నిన్నంట జూచితిని.

నీవు చంచలవోలె
నిలువెల్ల కదలితివి
కామతప్తుడనౌచు
కరము చుంబించితిని.

నీవు నిప్పులపోల్కె
నిశ్వాస దీసితివి
ఆకాంక్ష వెల్లుబుక
నే కౌగిలించితిని.

నీ కనుల నగ్నిశిఖ
లెగయగా జూచితివి
నే కాలి భస్మమై
నేలపై రాలితిని.

నీవు దీపజ్వాల
వై పుద్భవించితివి
నే శలభమై భస్మ
మై శాంతి పొందితిని.



వ్యాసము :

"నా గొడవ" - కాళోజీ

— శ్రీ సుప్రసన్న

నాదాల మునిగి ఆనందాల తేల
వాసనల గూర్చు సువాసనల గ్రోల
జన్మించెదను దేవ సర్పమై నేను.

లోకమున మానవుడు రెండు విధములయిన ప్రవృత్తులు కల్గి ఉండును. ఒకటి ప్రవృత్తి. ఇంకొకటి నివృత్తి. ప్రవృత్తి పథమున నుండియు నివృత్తి వైపునకు, నివృత్తి పథమునుండి ప్రవృత్తి వైపునకు మొగ్గు చూపువారు కలరు. ఒక డీ జన్మమునందు కొన్ని యనుభూతుల నొందుచున్నాడు. వాడు భావి జన్మమునుగూర్చి యోచించుచున్నప్పుడు ఈ యనుభవములకు మించిన మహానుభవముల గోరుకొనును. మానవునకు తాను పశుజన్మముకన్న మిన్న వాడ నన్నది పాదుకొన్న యభిప్రాయము. అందుచేత వాడు ఇంతకు మించిన దివ్యమైన అనుభవము నూహించి దానిని పొందుటకొఱకు దేవాదియోనులందు జన్మము నిచ్ఛగించును. కాని మానవుడు తన జన్మమునందు పొందిన యనుభవములు చాలతక్కువ. జంతులోకమునందు నొక్కొక్కజాతి యొక్కొక్క ఉదాత్తమయిన యనుభవమును దానివలన యానందమును బొందుచున్నది తుమ్మెదలు పుష్పములనుండి తేనెలను గ్రహించును. చకోరములు వెన్నెలను ఆహారించుకొనును. చాతకములు తొలిమబ్బు నీటి తుంపరల మింటి నడుమ నుండి స్వీకరించును. నెమలి మబ్బు లురిమిన తాండవించును. సర్పములు వాయువు ఆహారముగా గలవి. నాదమన్న వానికి ప్రాణము. మల్లె పూ పొదల చందన వృక్షముల నానియునికి వాసనయందలి వానికిగల యిచ్ఛను గోచరింపజేయును.

ఒకానొక అనుభవము ఇద్దరియందు భిన్నమయిన ప్రభావమును కలిగి యుండును. "భావాను గుణ్యం రూపం, శక్తినిబట్టి సాక్షాత్కారం." అట్లే మనము వాసన చూచుచున్నాము. వీణాది మధురనాదములు వినుచున్నాము. కాని సర్పమును నాదాదులచేత నాకర్షిత మగుచున్నది. నాగుంబాము తన జీవితమును గూర్చికూడ చింతింపలేని స్థితిలో తాండవించుచున్నది. అంత

నిర్మలమయిన తన్మయీభావన యోగ్యమయిన యనుభూతి మానవ జీవనము నందులేదు. అందుచేతనే కాళోజీ పై మాటలు పలికినాడు. ఆయనకు లౌకికముగా నాదాల మునిగినను ఆనందము లభించుటలేదు. అట్లే ఎన్ని సువాసనల గ్రోలినను వాసనలు దీరిపోవుటలేదు. లౌకికముగా తాను విలోకించుచున్న క్రౌర్య, హింసా, కపటాదులచేత ఆయన నాదాదులయందు సంపూర్ణముగా మునిగిపోవుటలేదు. అందువలన ఆయనకు సంపూర్ణమయిన అనుభవము కావలయును. ఆయన దుఃఖముతో కూడినదని సుఖము వదిలి పోవలయు ననువాడు కాదు. అందుచేత సుఖము ననుభవింప వలయును. దుఃఖమును కూడ.

తలపులన్ని తీరనిదే తలుపు లేచి తెరచుకొనవు
బిడియ పడుచు జీవించిన ఎపుడు మొగ్గ వికసింపదు.

అని ఆయన మతము. అందుచేత తనకున్న కోరికలన్నియు తీరవలయును. అనేక జన్మములనెత్తి అనేకములగు ననుభవముల పొందవలయును. అందుకే ఆయన దేవ సర్పమై జన్మింపగోరుట. సర్పమంటగా దేవత్వము తాను పొందబోవు అనుభూతి యొక్క దివ్యతను తెలుపును.

కాళోజీ నారాయణరావుగారు 'నా గొడవ' వలన దేశమునకు తెలిసినాడు. ఆయన అచ్చమయినకవి, ఆయన ఎప్పుడో వ్రాయును. అది దాచిదాచి ఎవరికో వినిపించును. ఎవరో మిత్రులు పట్టుబట్టి దానిని ప్రచురింపవలయును. అందుచేతనే దాదాపు పదునేను సంవత్సరములుగా వ్రాయుచున్నను కాళోజీ కొద్దియే వ్రాసెను.

'ఆనందమో ఆవేదనో కలిగినప్పుడు' కాళోజీ తన ఊహలకు శబ్దరూపము నిచ్చును. అది తనకు నచ్చినదా లేదా అన్నది దానికి పరీక్ష.

లోకములో కవులు పలురకములవా రుందురు. కావ్య మీమాంసలో రాజశేఖరుడు కవులు పది విధములని పేర్కొనెను. కాని ఆ విశ్లేషణము కవి యొక్క పాండిత్య, కవితా రీతుల ననుసరించి చేయబడినది. కాని మనము స్థూలముగా కవులను రెండు విధములుగా విభాజించుకొనవచ్చును. బుద్ధి కవులని, హృదయ కవులని. లోకములో ఈ రెండుతీరుల వారును ఎప్పుడునుందురు. కాని లోకమునందు యశస్సు బుద్ధి కవిశ్రేణికి లభించును. హృదయ కవులు సామాన్యముగా నిలువరు. గాథా సప్తశతిలోని రచయితలు, అనేక జానపద మధుర సాహిత్య స్రష్టలనుగూర్చి మన కేమి తెలియును?

అచ్చమయిన కవితాశక్తి హృదయకవి శ్రేణికిచెందిన వారిదే యని చెప్ప వలయును. ఇది మొదటి శ్రేణి వారియందు కవితాశక్తియే లేదని చెప్పుటకాదు. బుద్ధి కవులయందలి కవితాశక్తి శబ్దార్థ శయ్యాలంకారాదులచేత కప్పబడును. ఒక్కొక్కచో వారియం దీ గుణములే కవితాభాసము లగుచుండును. కాని హృదయకవులు సాధారణముగా సామాన్య సంస్కారము కలవారయి యుందురు. వారికి లౌకికమయిన కీర్తి యక్కరలేదు. వారు గ్రంథములను సృష్టించు నిచ్ఛలేనివారు.

బుద్ధి కవుల గ్రంథములలో సామాన్యముగా రచయిత విస్పష్టముగ గోచరింపడు. లోకమునందు ఆత్మాశ్రయ కవిత (Subjective Poetry) గా చెప్పబడుచున్నదాని యందు కూడ కవి కవిగా కనిపించును కాని సామాన్య మానవుడుగా గోచరింపడు. అతని అనుభూతులు, వేదనములు సామాన్యస్థాయికి అందరానివిగా నుండును. కాని హృదయ కవులకీ గొడవయే లేదు. వారు అలంకారాదుల గుణ దోషములను గూర్చి యోచింపరు. వారి యనుభూతి యేదో మన వాడు మాటలలోనే చెప్పుకొందురు. అవి అనోట ఆనోట వ్యాప్తి నొందును. రచయితకు ప్రాముఖ్యము లేదు. ఆ కవితా ఖండమునకే ప్రాముఖ్యము. జానపద గేయము లిట్టివే.

పూర్వమున నిట్టి తెలుగు కవులలో నిలచిపోయినవాడు వేమన్న. ఆ మహాయోగి నిలచినచోట ఆటవెలదులు గాలులలో ప్రతిధ్వనించినవి. తెలుగు ప్రజానీకము వేమన్న పలుకులలో తమ మానసము ప్రతిబింబించుట చూచుకొన్నది. వేమన్న పేర నిట్టివే వారు వెలయింపజేసుకొన్నారు. తరువాత నీ మార్గమున వ్యాప్తుడైనవాడు కాళోజీ నారాయణరావు.

కాళోజీ అందుకే కావ్యఖండముల సంపుటిని 'నా గొడవ' గా పేర్కొన్నారు. వారంతే ఆలోచింపగలరు. వారి యనుభూతులాచ్ఛాదరహితములై కావ్యముల ప్రతిబింబించుట వలన అది ఎల్లరకు చెందినదే. ప్రతి పాఠకునకు నది తన యనుభవముగా భాసించుట కలదు. అందుచేత నీ కవిత ఎల్లరకును 'నా గొడవ' యే.

కాళోజీ అచ్చముగా హృదయకవియైనను ఆయనపై ప్రాచీన ఆధునిక ప్రఖ్యాత కవితా సంప్రదాయముల ప్రభావము విరివిగా కలదు. కవితలో కూడ నచ్చటచ్చట నీ సంప్రదాయ మీ మార్గమునందు గోచరించును :

దానిమ్మగింజలో దాగిన యెరుపు
లేత అరిటాకుపై పూతల నునుపు
క్రొత్త ముఖములలోని మెత్తందనాలు
కన్నతల్లి పాల కమ్మందనాలు

మొదలైన వెన్నో చంటిపాపని పెదవి జంట సింగిణులలో ఆటలాడు చున్నవి. ఈ మనోహర భావ విన్యాసము హృదయము నుండియే కాక బుద్ధి వలన కూడ మెరుగుదిద్దుకొన్నది.

ఈదేశమున భావ కవితారీతిపైన అభ్యుదయ కవితాపథమువారు తిరుగు బాటుచేసిరి. వారి కవితారీతి ఇప్పుడు చల్లబడినది. వారి కవితలో మానవుని జీవితములోని ఒకానొక విషయమునే— అది ప్రధానమైన ఆర్థిక విషయమే కావచ్చు — ఆధారముగా తీసుకొనిరి. అందుచేత వారి తొలిగ్రంథమునకు మిగిలిన వారి కృతులు ప్రతిధ్వనులుగా మాత్రమే భాసించుచున్నవి. ఆ రీతి యిపుడు దేశమున చలనము తెచ్చుటలేదు.

ఇది సంకుచితమైన పరిధి యగుటచేత నీ చిక్కు. కవిత మానవునకు సంపూర్ణముగా చెందవలయును. మానవునిలోని ఒకానొక పరిస్థితినే కావ్య వస్తువుగా స్వీకరింతుననుట దోషము. మానవునిలో ప్రతి నిముషమున పొందు ననుభవమునకు నాతని మనస్సు విశిష్టములైన ధ్వనుల నిచ్చుట కలదు. ఈ అనంతములైన మానవ హృదయముల ధ్వనులు కావ్యవస్తువులు కావలయును.

ఏ కవులైనను ఉత్తమకవు లిదే మార్గ మవలంబింతురు. లేనియెడల వారి కస్తిత్వములేదు. ఈ సర్వజగత్తు మానవునిలో లఘురూపమున కనిపించుచున్నది. అతనికి లక్షలాది అనుభవములు కలుగుచున్నవి. అందుచేత ఏతత్సర్వ జగద్ద్రష్టయైన సుకవి కవితాభావనమందు తనకు తాను విశ్లేషణ మొనరించుకొని యొక్కొక వేళయందు తన మనస్తంత్రిక ప్రయోగినరీతిని యొక్కొక పాత్రగనో, కల్పనగనో రూపించుచున్నారు. ఇది విషయాంతరము.

కాళోజీ కవిత అభ్యుదయ కవితారీతిలోని అయోమయ వేళ యందు వెలుగు దివ్వె వెత్తినది. మీరు మానవుని సర్వముఖముల నుండి దర్శించి, మానవునిగా చిత్రింపుడని ఆయన చెప్పినాడు. ఆయన వారికంటె మరికొంత ముందు సాగినాడు. అది భాషావిషయమున.

అభ్యుదయకవులు విషయమున (Content) మార్పు తెచ్చిరే కాని భాషలో మార్పు తీసుకరాలేకపోయిరి. వారి కవిత భావకవులవలె అతఃపూర్వము వారి

వలె సామాన్యులకు చేరరానిదిగనే ఉండెను. అందుకు వారును బుద్ధికవులగుట కారణము.

ప్రదీప్తకీల ప్రవాళమాలా
ప్రపంచవేగా ప్రసారములలో
మిహిరవాజితతి ! రఘువధనుర్జ్యోతి !
పుడమికి నేడే పుట్టినరోజట !

అని మహాకవి శ్రీ శ్రీ వ్రాసినారు. ఇట్టి వెన్నియైన మహాప్రస్థానమునందు చూపింపవచ్చును. అరుద్రాదులయందిది మరియు క్లిష్టమైనది. దాశరథ్యాదులు పునః భావకవితామార్గస్థులగుచున్నారు. ఈ సమయమున భాషలో అనంతమైన మార్పు తెచ్చి ప్రజల కవితను సృష్టించినవాడు కాళోజీ.

ఆయన ఈమధ్య ఒకచోట ఇట్లు చెప్పినాడు. ఫలానాకవి తెలుగుభాషను అర్థము చేసుకొనుటకు సంస్కృతము రావలెననిగాని, ఇంగ్లీషు రావలెననిగాని అనుట దోషమని. దేశములో చాలమంది రచన కట్టి స్థితి కలదు. ప్రతి తెలుగు వానికి విన్నతోడనే అర్థమగుట ఆయన కవితలోగల ఉదాత్త లక్షణము.

ఆయన కవితలో ఒక్కొక్క గేయములో ఒక్కొక్క మకుటము పునరావృత్తమగుచుండుట కలదు. ఒక విధమయిన వాక్యరీతి పునరావృత్తమగుట కలదు. ఇది జానపద వాఙ్మయమునందలి రీతుల ప్రభావము:

ఈ గ్రంథములోని యెక్కువ కవితలు లయానుబద్ధములై యున్నవి. కవి యూహ అప్రయత్నముగా నా ఛందస్స్వరూపమునందు కూడుకొనుచున్నది.

ఈయన దేశభక్తుడు. ఈ దేశభక్తి కేవల కవితలకే పరిమితమైనదికాదు. ఆయనకు విశ్వ విద్యాలయాచార్యపదవి పోవునని భయములేదు, రాజకీయముల నుండి పారిపోయి క్రొత్తలోకములో విహరింపబూనినవాడు కాదు. విద్యార్థి దశనుండి తాను నమ్మిన దానినిగూర్చి ప్రభుత్వమునకు వ్యతిరేకమైనను ధైర్యముగా చెప్పుకొన్నాడు. ఈ గ్రంథమున నిజాము పరిపాలననాటి ప్రజా హృదయము ప్రతిబింబించు గేయములున్నవి. ఆనాడు ధైర్యముతో వ్రాసి పాడి కారాగృహమునకు పోయినాడు. కాని ఆయన గీతములు ప్రజల నుద్దీపితుల జేసినవి. "ఇంకెన్నాళ్ళు" అను గేయమున

"కంచెయె చేను మేయుచుండగా కాంచకుండు టింకెన్నాళ్ళు
దొంగలు దొంగలు ఊళ్ళుపంచుకొని దొరలై వెలిగే దెన్నాళ్ళు

బాధలు పెట్టి పలుకనీయని శాపుల భయ మింకెన్నాళ్ళు
హింస పాపమని యెంచు దేశమున హిట్లరత్వ మింకెన్నాళ్ళు"

కవి ఎన్నాళ్ళని యోర్చును. ఆ ప్రభుత్వమే స్వభావముగా ప్రజాకంటక మైనది. ప్రజల బాధించుచున్నది. ప్రజలు బాధలు సహించుచున్నారు. ఈ బాధా సహనము ఎన్నాళ్ళదాక అని కవిప్రశ్న. ఆయనే కృద్ధుడై "చాలింక" అను గేయమున

బాధ్యతలేని ప్రభుత్వ కటువు పెట్టే బాధలు చాలింక
హద్దుమీరి అధికార వర్గము ఆడే ఆటలు చాలింక
రక్కసి తనముకు పిశాచ వృత్తికి దొరికిన రక్షణ చాలింక
'మూతులు నాకుచు' ఆత్మవంచనతో కట్టినమూటలు చాలింక

అని గద్దించుచున్నాడు. కవి ప్రజలలో అనంతమయిన సంచలనము దర్శించినాడు. వారిలో చైతన్యము పరవళ్ళు త్రొక్కుచున్నట్లుండెను. ఆయన "బాంచెనయ్యా, అని ప్రణమిల్లు ప్రాణాలు యిపుడిపుడె తెప్పరిల్లు చున్నాయి. కష్టపడువారికి కాజేయు వారలను కంటబడకుండ కాపాడుచుండిన కోట గోడలు నేలకూలుతున్నాయి" అని చెప్పినాడు.

ఆయన ఇడకిట్లు తీర్పు చెప్పినాడు.

"ప్రజాసంస్థపై పగసాధించిన ఫలితము తప్పక బయటపడుగా
తా నితరులకై త్రవ్వినగోతిలో తనకే తెలియక దబ్బునకూలున్.
బేజారయిన బీదలతోడిన పెద్దలపై పిడుగయిరాలున్"

అని కానున్నది కని కవితలో ఘాటుగా కాళోజీ చెప్పినాడు.

ఈయన ఎదలో కోపము దాచుకోలేడు. ప్రజలుపొందెడి అవమానము అను విని, చూచి ఆయన ఉడికిపోయినాడు.

"తిట్టిన నాల్కలను చేపట్టి కోయాలె
కొంగులాగిన వ్రేళ్ళ కొలిమిలో పెట్టాలె
కసన్నగీటిన కళ్ళ కారాలు చల్లాలె
తన్నిన కాళ్ళను 'డాకలి'గ వాడాలె
కండకండగకోసి కాకులకు వేయాలె
కాలంబురాగనే కాటేసి తీరాలె."

అంత బాధపడినా డాయన. ఆయన హృదయమునకు పదములకు మధ్యదూరము లేదు. ఇట్టిచోట్ల తెలంగాణా ప్రాంతీయ పదములు ఆయన వాడుచుండును.

ఈ కావ్యమున ప్రధానరసము కరుణ. ఏ వాక్యమందైనను కవి బాధ విస్పష్టముగ గోచరించును. ఈయన కరుణరసమును వివిధ రూపముల చిత్రించును. ఆయన దుఃఖము క్రోధముగ, ప్రతీకారభావముగ, నిరాశగ, అసహ్యముగ గోచరించును. ప్రపంచమును చూచి ఆయన పొందిన ఊహ లిన్ని స్వరూపముల దిద్దుకొన్నవి. అందుకే ఈ కరుణము కేవల దుఃఖమునే కాక క్రోధాదులను కూడ కలిగించుచున్నది.

"అవనిపై జరిగేటి అవకతవకల జూచి ఎందుకో నా హృదిని ఇన్ని ఆవేదనలు" అని ఊహించినాడు. పరుల కష్టములను జూచిన ఆయన గుండె కరగిపోవును. మాయను మోసమును చూచి ఒడలు మండిపోవును. ఇది అతని అవస్థ. లోకములోని దోషులను దండించుటకు గాని, పతితుల నుద్ధరించుటకు గాని ఆయనకు శక్తిలేదు. నేను సవరింపలేనని ఊరుకొనుట ఆయన స్వభావము కాదు. ఆయనకు అప్పుడు హాయి లభింపదు.

బోసుబాబు మరణవార్త విని ఆయనకు మహాదుఃఖము కల్గినది. "పట్టపగలే ప్రొద్దుగూకినదా" అను సందేహము కలిగినది. భూమికి భారమైన క్షుద్ర జీవులు, పిరికిపందలు లక్షలకొలది జీవించుచుండగా నేతాజీ మరణము అతి దుఃఖము కల్గించినది. పూర్ణిమనాడు చీకటిక్రమ్ముకొన్నట్లైనది. కాని ఆయనలో బోసుబాబు యొక్క గొప్పతనమును గూర్చి ఎన్నో ఊహాలున్నవి. ఆ ఊహాలు బోసుబాబు మరణమును గూర్చి సంశయము గూర్చుచున్నవి. అందుకే

> చచ్చువాడవు కానె కావని చావలేదని చావులేదని
> చాటి చెప్పుచునుండ హృదయము
> చచ్చువార్తను నమ్మమంటావా ? స్వామీ
> వచ్చి దర్శన మివ్వనంటావా ?

అని ప్రశ్నించినాడు. ఇది ప్రశ్నకాదు వేడికోలు. ఇక్కడ కరుణరసము స్థాయి నొందినది. ఈ వాక్యములు బోసుబాబునుగూర్చి ఎరిగినవారి ఎదలలోని గాయములను మరల మేల్కొల్పు శక్తి కలిగియున్నవి.

Tennyson మహాకవి,

> **Tears, idle tears, I know not what they mean**
> **Tears from the depth of some divine despair**

అన్నాడు. ఆయన కన్నీటిని గూర్చి యేమియు నర్థముచేసుకోలేకపోయినాము. దివ్యభావనావైఫల్యము యొక్క లోతులయందు ఆయన కన్నీళ్లుకనుగొన్నాడు. ఆయనకు కన్నీళ్లు నిష్క్రియములు.

కాని కాళోజీ చెమ్మగిలిన కన్నులలో కమ్మనెన్నో చదివినాడు. ఆయన కన్నీటిలో ఒలికి పారలేనిబాధ, పలుకు జారనీని గాథ కనుగొనినాడు. ఒక అనిష్టము జరిగినప్పుడు దానిని నివర్తించుకొనుటకై మనిసి కోరుకొనును. దానికి అతని శక్తి చాలనప్పుడు కన్నీరు కల్గును. హృదయమునిండ దుఃఖమున్నది. అది అనంతమైన బాధను కలిగించుచున్నది. అది వెలిగ్రక్క వీలులేదు. వెలికి వచ్చినచో లౌకికములైన అపహాసాదికములు లభింపవచ్చును. అందుకు కనులు చెమ్మగిల్లినవి. కొన్ని కొన్ని అనుభవములు హృదయమును కోతబెట్టుచుండును. అవి బయటపడవేసుకొన్నచో నొకవిధమైన తృప్తి. కాని బయటపడుటకు వీలు లేదు. అందుకు శబ్దములే లభింపవు. శబ్దములు లభించినను మనస్సు వానిని బయటపెట్టుట కంగీకరింపదు. అప్పుడును కన్నులు చెమ్మగిల్లినవి. ఇచ్చట 'చెమ్మగిల్లు' శబ్ద మతి సమర్థమైనది. మరియొక శబ్ద మేదైన నిచ్చట ప్రయోగింప వీలులేదు. కన్నులలో అశ్రువులు ధారలు కట్టలేదు. అప్పుడు దుఃఖము దానంతట అదియే బయటికి కుబికివచ్చును. కాని కంఠము గద్గదమైనది. కన్నులలో కన్నీటితెరలు పేరిసికొన్నవి. అంతే,ఆయనది అంతటి లోపలి బాధను స్పృశించు లక్షణము గల మనస్తత్త్వము. అందుకే చెమ్మగిలిన కన్నులలో అన్ని రహస్యములు చూచినాడు. సైగజేయ వీలులేని మూగనుడుల జాలినడక లాయన చెమ్మగిలిన కన్నులలో దర్శించినాడు.

ఈ కవితాసంపుటిలో "కన్నీటిలో ఎన్నెన్నో కలవు" అను గేయ ముదాత్తమైనది. అది ఈ సృష్టిలోని సర్వానుభవములను విశ్లేషణ మొనరించి, మరల సూత్రీకరించినట్లున్నది. ఆయన లోకములో ఎచ్చట కన్నీరు చూచినను దానియందు విభిన్నములైన భావములను చదువుకొనుచున్నాడు. ఆయన కన్నుల ద్వార కన్నీటిని పొందుచున్నాడు. తన కన్నీటిని గూర్చియు బాగా నూహించుచున్నాడు. ఆయనకు కన్నీటియందు సుఖము, దుఃఖము మొదలైన సర్వ భావములు గోచరించినవి. "మసిబారిన ఎడదల రుసరుసలు, పసిగొంతులు నలిగిన పిసపిసలు, రసమూరెడి చూపుల గుసగుసలు, మొల వదలిన వలువల విలవిలలు, అలలెత్తిన నవ్వుల కిలకిలలు" ఇవి ఆయన కన్నీటిలో దర్శించిన వానిలో కొన్నిమాత్రము.

ఈ అశ్రుకణములలో సర్వజగదనుభవమును దర్శించుట మహాకవి భవభూతి ప్రతిపాదించిన కరుణ రస సిద్ధాంతమునకు ప్రోద్బలకముగ నున్నది.

దుఃఖము లోకమున బహువిధములుగ ప్రవర్తమాన మవుతున్నది. ఒకచో నిస్తబ్ధభావము. ఒకచోట కట్టలుతెగిన యేడుపు, మరియొకచోట నసంగ భావము, మరికొన్నిచోట్ల చిరునవ్వు, నవ్వులుగా ఈ దుఃఖము వ్యక్తమ్మగు చున్నది. ఆ దుఃఖ సన్నివేశము యొక్క వివిధములయిన రీతుల ననుసరించి అది ఉండును. లోకమున నొక్కొక్కరి కొక్కొక్క మాతృభాష కలదు. దాని వలననే మానవునికి సంపూర్ణమైన మనో వికాసము కలుగును. ఆ భాష నేర్చు కొనుట వానికి అవసరమయిన విషయము. మనదేశములోని కొన్ని పరిస్థితులు దానిని తలక్రిందు లొనరించినవి. మనదేశమున పరభాషా వ్యామోహము పెరిగిపోయినది. మన భాష, మన సంస్కృతి, మన ఆచార వ్యవహారములు హీనములనియే కాక పరభాష, పర సంస్కృతి, పరుల ఆచార వ్యవహారములు యెక్కువ యైనవను నభిప్రాయము మనదేశమునందు పాదుకొన్నది.

ఆ దురవస్థనుగూర్చి కవి దుఃఖము పొందినాడు. వానిలో కేవలము దుఃఖముకాక కోపమును ఉన్నది. ఆ రెంటివలన ఆతడు

"అన్యభాషలు నేర్చి ఆంధ్రంబు రాదంచు
సకిలించు ఆంధ్రుడా! చావ వెందుకురా"

అన్నాడు. ఇది మనము చదువుచున్నాము. వినుచున్నాముకూడ. అంతఅకును అనగా ఎక్కువకుండికి- నవ్వువచ్చుచున్నది. మనకు హాస్యము చమత్కార మయిన విషయమునందుమాత్రమే కలుగవలయును. కాని ఇందేమి చమత్కా రము కలదు. ఆయన చెప్పినట్లే యున్నది మనస్థితి.

కాని మనము నవ్వుమనే ఉన్నాము. దానికి ఆ చెప్పుపద్ధతికూడ కొంత కారణము. అన్యభాషలు నేర్చిన ఆంధ్రుడు తనకు తెలుగు రాదనుచున్నాడు. తెలుగు రాదనుమాటయు మరియొక భాషలో ననుచున్నాడు. మానవులు మాటాడుదురు. గుఱ్ఱములు సకిలించును. మానవుడు సకిలించుట అసహజమైన విషయము. ఇచ్చటకూడ మనము మనభాష రాకపోవుటయు, పరభాషలో దానిని వెల్లడించుటయు నసహజములయిన విషయములు. అందుచేత ఇచ్చటి సకిలించుశబ్దము మనకు చమత్కార జనకమై, హాస్యము కలిగించుచున్నది. కాని ఇచ్చట శుష్కమయిన హాస్యమేలేదు. "ఆ నవ్వులో ఎక్కడినరాలు

అక్కడ సడలిపోతాయి." ఈ బాధ మెల్లమెల్ల మనసులో రేగిరేగిపోవును. కాళోజీ కవిత విన్న మనిసి నవ్వుట అనగా "యేడ్వలేక నవ్వుట"

ఇట్టి అధిక్షేప కావ్యము లిం దెన్నో యున్నవి. వానిలో హాస్యము సుకుమార మయినది. అప్పుడు వెలువడు నవ్వు మనిషిలోని విషమును మాడ్చి వేయగలదు. "ఈ అలజడి కొన్నాళ్ళు" అనే గేయమున దేశములో నాయకులు చేయుచున్న దుశ్చర్యలను కవి మందలించుచున్నాడు.

"మారాలిక లేబిల్ పాకింగ్, మారాలిక స్టేజుల సెట్టింగ్
యేడ తిరిగిన పంచాంగాలు, చూపవు తిథి వారాలు"

అను వాక్యములయందు వా రిదివర కనుసరించిన కపట మార్గములు చెల్లవని మరికొన్ని క్రొత్తమార్గాలు అనుసరించమని తెలుపుచున్నాడు. దీనియందలి వ్యంజన బహుశక్తివంతమయినది.

స్వభావము రెండు విధము లయినది. ఒకటి సంయోజనము (Synthesis) రెండు విశ్లేషణము (Analysis). ఈ కవిది రెండవ స్వభావము. సర్వజగత్తులో మనకు అతి సామాన్యముగా గోచరించు విషయములను సూక్ష్మ సూక్ష్మములుగా విభజించి వాని మూలమున గ్రహించునే ర్పాయన కున్నది. ఈ శ్రేణికి చెందిన గేయములలో "వ్యత్యాసాలు, చాదస్తం, ద్వైతజగత్తు, మారు రూపాలు. కన్నీటిలో ఎన్నెన్నోగలవు" వంటిగేయము లెన్నో చెప్పుకోదగినవి.

"పోటీపడి కాటులాడ" అను గేయమున ఈ విశ్లేషణము అచ్చముగా కాళోజీ మాత్రమే చేయగల డన్నంత సూక్ష్మముగా చేయబడినది.

"చాపచింపు, సామ్రాజ్యం
కోడిగుడ్డు, కోహినూరు
పాటిమన్ను, ప్లాటీనం
బస్సుసీటు, బ్రహ్మరథం
ఏదైతేం ? ఏదైతేం ? పోటీపడి కాటులాడ"

ఈవాక్యములలో నేడు జగత్తులో సాగుతున్న పోటీ స్వరూపము చర్చింపబడినది. ఒకటి అతి సామాన్యమయినది, మరి యొకటి అతిమూల్యముగలదిఅయిన రెండు వస్తువులు జంటగా చేర్చబడినవి. అందువలన వానిమధ్య ఎంతటి అగాధమయిన భేదమున్నను వానిగూర్చి పోటీపడుటలో మానవుడు సామాన్యుడుగనే భాసించు చున్నాడు. ఒకచాపచింపుకొర కిద్దరు భిక్షువులు పోటీపడుచుండగా ఒక మహా

సామ్రాజ్యము కొఱకు రెండు శక్తివంతములయిన రాజ్యములు పోటీ పడుచున్నవి.

నాగరకత ఎంత పురోగమించినను మానవునిలోని ప్రాథమికములైన అనాగరిక, అసాంఘిక-ఇంకను చెప్పవలసిన పాశవిక-గుణసంపత్తి యేమాత్రము తగ్గలేదు. ఒకవైపు పరస్పర సహకారమును గూర్చిన యుపన్యాసములు, మరియొకవైపు పోటీపడు మనస్తత్వము, దాని నితరులలో పెంచు ప్రయత్నములును ఎచటనైనను, ఎవరికొఱకైనను, ఎందుకొఱకైనను పోటీపడుటకు మానవుడు సిద్ధపడుచునేఉన్నాడు.

మనము ప్రజాస్వామ్య పరిపాలన కాలములో నున్నాము. మనము మనకున్న హక్కులన్నియు కావలయునని పోట్లాడెదము. అందుల కందరికుత్సాహమే. కాని బాధ్యత అనగనే అది బానిసత్వమని వాదించుచున్నాము.* మనము నిర్వహించు పనిని నిర్లక్ష్యముగా చేయుచున్నాము. ఇవి గాక ఎన్నో అవకతవకలు.

" ఎవనికి వాడే ప్రవక్త వాని పలుకే జ్ఞానపు భాండారం
కర్మకఠోరం కళావేత్తలకు తగదని పలికే ఎగనామం"

మొదలైన లక్షణములు ప్రజలయందు పాదుకొన్నవి. ఎవరైన విమర్శించుటలోనే కాలముపుచ్చుచున్నారు. మనము పూర్వవైభవమును గూర్చి గానము చేసుకొని సంతృప్తిపడదలచినాము. ఈ వేదన లన్నియు " గణరాజ్యం " అను ఆయన గేయమునందు విస్పష్టముగ గోచరించుచున్నవి. ఈ కవి, కాంగ్రెసు ఉద్యమముల పనిచేసినవాడైనను నేటి నాయకులను, పార్టీలను విమర్శించుటలో జంకినవాడు కాదు.

కవి లోకమును పరిశీలించుచున్నాడు. కాని అది అట్లే ఉన్నది. దానిలో మార్పేమియు లేదు. సహస్రాబ్దములుగా మానవ సంఘము దాని స్థితిలో మార్పే లేదు.

" పై మెరుగులు లో మరుగులు, విషపునవ్వు వెక్కిరింత
దొంగనవ్వు దొంగేడుపు ముసుగుల్లో గుసగుసలు "

అని ప్రపంచ చరిత్ర "మాంధాతల నాటి నుండి మార్పులేదు ఈ జగాన" అని ప్రకటించునట. ఈ విధమైన ధోరణి ఈ గ్రంథమునందు పలుచోట్ల కనిపించుచున్నది. "చాకలి మారుచెగానీ, చాకిరైతె తప్పదనా" "మళ్లీ అదే పాతకత, కాళోజీ కేలవెత" "ఆయేడు పోతేమి, ఈయేడు వస్తేమి, మా యేడుపేదియో

మాతోడనే యుండ" "ఏడు మారినా ఈడు ముదిరినా ఏమి మారినది యీ లోకంలో" ఇట్టి వెన్నో గీతములు ఈ కావ్యములో చూపవచ్చును.

ఈ భావము లీయనలో నున్న నిరాశాధోరణిని చూపుచున్నవి. " మహా మహా మేధావులు" "మంచి చెడ్డల అంశ" "ఏదైన నేమి" మొదలగు వానిలో నను ఇదే ధోరణి కనిపించుచున్నవి. కాని ఈయనలో ఆశావాద చిహ్నములును కొన్నిచోట్ల - ముఖ్యముగా స్వాతంత్ర్యోద్యమ కవితలలో- కానిపించుచున్నవి.

ఈ నిరాశాభావము తాత్కాలిక మైనదిగానే భావింపవచ్చును. ఆయన చెప్పినట్లు "ఉదయం కానే కాదనుకోవడం నిరాశ" కాని ఆయన అట్టివాడుకాదు. " ఈ చీకటి ఉండదు. సూర్యుడు తప్పక ఉదయిస్తాడు. ఆ వెలుతురు నిలవదు. సూర్యుడు మళ్లీ అస్తమిస్తాడు" అని ఆయన సిద్ధాంతము. మార్పు తప్పదు. మార్పుకోసము సిద్ధముగా ఉండవలెనని అయన ప్రబోధము. ఈ మార్పు దానియంత నదియే పునరావృత్తమయినచో మానవుని ప్రయత్న మెందుకు? దీనిలో పూర్వకర్మ సిద్ధాంతము వాసన ఉన్నదా ?

ఈయన మునుముందైనను ఈ నిరాశావాదమునుండి తప్పుకొని ఆశా వాదము ప్రచారింపవలయును. వయస్సు, కోకిలా మొదలైన గీతాలలో మరి కొన్ని వత్సర గీతాలలో ఈయన నవ దృక్పథము గోచరిస్తున్నది.

ఈయనలో కొన్ని పరస్పర వ్యతిరేక విషయములుగా భాసించుట కలదు. అది సందర్భము ననుసరించి సమన్వయము చేయబడవలయును.

'అవసరము' అనే గేయములో

"కామ తృష్ణల తృప్తికోరు దేహాలు
ప్రేమగీతుల గొడవలోన పడనేల ?"

అని ప్రశ్నించినాడు, 'లేకుంటేమి' అను గేయమున

"మనసు మనసూ కలసి మనగల్గినాక
దేహాల దాహాలు తీరకుంటేమి ?"

ఈరెండును పరస్పరవిరుద్ధములుగ గోచరించుచున్నవి. కాని మొదటిది అవసరము తీర్చుకొనుటకై వచ్చిన మానవుని మనః ప్రవృత్తిని చిత్రించు సన్ని వేశములోనిది. రెండవది కవి మనకు చెప్పుచున్నది. ఇట్లు సమన్వయము చేసు కొనకపోయినచో నిట్టి వ్యతిరేక విషయములు మరికొన్ని యిందులో భాసింప వచ్చును.

నేటి కవులలో కాళోజీది విశిష్టస్థానము. ఈనాటి సాహిత్యములో 'నా గొడవ' కు ప్రత్యేకమైన ప్రయోజనమున్నది. ఈయన ఇంకను హృదయమును శబ్దరూపమున విప్పవలసియున్నాడు. వెనుక నే చెప్పుకొన్నట్లు వేమన్న రీతిలో మరల వ్రాసినవా డీయనయే. ఈయన మునుముందు తన గీతముల చేత తెలుగు ప్రజల నాలుకలలో నిలచి వేమన్నకు మరియొక రూపమును సంతరించు ననుకొందును.

ఈ ప్రవక్తృ లక్షణములు ఈ కావ్యమునందు పలుచోట్ల గోచరించును. అసలీ కావ్యరీతియే ప్రవక్తృతా గుణమును పట్టించు కొన్నది. ఏ తాదృగ్విల క్షణ కావ్యమున నేటి తెలుగుదేశము, భారతదేశము, మానవసంఘము ప్రతిబింబించినవి.

"దీపావళి దీపాలు" అను రచన ఈయనకు దీపాలలోకూడ పక్షపాతము కన్పించినది. అవి అమవస చీకట్లు బాపుచున్నవి. మేడలపై మిద్దెలపై చుక్కల దాక వెలుగుచున్నవి. దోచిదాచిన ధనమును ధనపూజ చేయువేళ దౌర్భాగ్యు లకు చూపుచున్నవి. కాని ఊరి వెలుపలనున్న పూరిగుడిసెల దూరి లోని చీకటి బాపలేకున్నవి. అందుచేత

"రక్కసుని చావుచే రంజిల్లె జగమంచు
కోటివెల్గులు చాటె నాటి దీపాలు
రక్కసుని బాధింప రక్షయే లేదంచు
కోటికితులచెప్పు నేటిదీపాలు"

అని నిశ్చయించినాడు. ఇట్టి విశ్లేషణముచేసి యొకానొక ధర్మముగా సూత్రీక రించుట ప్రవక్తృలక్షణము. ద్వైతజగత్తు అను గేయమునందు "లోక మెపుడు చతురునిదే సొత్తు, లే దమాయికుని కంచుల పొత్తు"అని "శాస్త్రకారులు, శాసన కర్తలు జనులకు తాళీకట్టని ధర్తలు" అనియు నిర్లిప్తుడైన వానివలె సర్వ మును నిర్భయముగా రహస్యములేకుండ బయట పెట్టుచున్నాడు. "నిన్ను నీవే చూచుకొని" "దేవత లెరుగని దివ్యానుభవము" "బ్రతుకు" "పునరా వృత్తి" వంటి రచనలలోనను ఇట్టి భావములెన్నియో కలవు. 'బ్రతుకు'లో "సాగిపోవుటె బ్రతుకు, ఆగిపోవుటె చావు" అనుచున్నాడు.

ఈ సంపుటిలో "సరస్వతీ భక్తుల్లారా" అనే రచన ప్రత్యేకత కలది. ఆధునిక కవితమగూర్చి పూర్వుల యాక్షేపణములకు చక్కని సమాధానములు

[తరువాయి 51 వ పేజీలో]

కవిత :

భావలహరి

— రమణశ్రీ

చీలిన గుండెలై కటికచీకటి నల్లని నెత్రు లూరి ది
క్కాలములందు నిండికొని గొందిలి నల్పు కరాళ నీలిమో
ద్వేల పథాన నా తలపు వేడి వియోగతపాన రేగి ఆ
కాలరితమ్ము నా హృదయ కాననమై నిశి కౌగిలించెదిన్ :

నా పయి పీచు కంకణ కణాకణ నాద మరుత్త్వదీయ ప్రే
మా పర శిక్షగా నవనవార్ద్రి మనస్సుల జీవనాళ రే
ఖా పరమార్థమై భవదగాధ దృగంచలమందు గోరి నే
నీ పురుషార్థ సిద్ధి కెటు లేత్తు శరన్నవ మేఘ గీతిలో !

నీ తెలి చెక్కిలుల్ నగవు నిల్పిన నీడల జావలే నవ
ప్రాత రుషస్సులన్ సుమధురాగములై పెదవుల్ మరంద సం
పాతము గాగ హాస నవభావన సంత్రపలై మదీయ ని
ద్రా తరుణమ్ము జాలిగ గలల్ బచరించు నిజానువిభ్రమై :

వీణాలాపన జీవవత్కళల హృద్వీథిన్ ప్రవర్షించి ప్రా
మాణించున్ వలపింపగా మధుర ప్రేమన్ రాధికాస్వాంత క
ల్యాణమ్ముల్ ప్రణయానుకంపల శరద్వ్యాలోలమై ఆశయ
ప్రాణస్ఫూర్తికి జ్యోత్స్నలౌచు నవరింపన్ వ్యోమవీథిచ్ఛవుల్.

అలికిన మ్రుగ్గు ముత్తియపు హారి మనోజ్ఞ శశాంక తారకో
చ్ఛలిత నవార్ద్రి హాస మధు జాగృతి ఝల్లరనన్ త్వదీయదే
హలసిత రత్న హేమ మణిహారసరమ్ములు జుక్కప్రోవులై
చలదళి కేశ మేఘముల జాలున నీవు శరత్త్రియామవై!

పిలిచిన గొంతులో ప్రణయవీణ నదించు రసార్ద్రగీతికాం
జలి మధుధార రంజిల ప్రజాహృదయమ్ముల జాలగొన్న ప్రే

మల దళకుల్ హసించు దృగమాయిక నేత్రయుగమ్ము క్రొత్తసం
జల గని తొల్కరించు నలజల్లు మొగిల్లను పొంగు హర్షముల్ !

సిగ్గు ముసుంగులై తెరలు చీలిన నీ కనుచూపు వాలుఁగ
బుగ్గల నిగ్గులై కురిసె పున్నమిరేల చరించు చుక్కక్రొ
మ్మొగ్గలు యౌవనోద్వికచపూర్ణ మరీచిక లభ్రధారలై
ముగ్గుల ముచ్చలై కెరలె రోదసి నిండిన ప్రేమకాంతులై !

నీ సాంధ్యాధర మాకరంద రుచు లన్వేషింతు నుద్భావ రే
ఖా సాహిత్య రస స్ఫురత్ బహువిధా కావ్యాంజలుల్ ప్రాప్తిలఁ:
ఆశావీధి హృదంత రోజ్జ్వలిత విన్యాస ప్రభల్ నా మనః
శ్రీ శుక్తిప్లవమాన గాన మధురోజ్జీవత్ కళారాగిణుల్.

నీ పెదవుల్ సవారుణ ఘృణిచ్ఛటలం బ్రసరిల్లు జీవ రే
ఖా పరిణామ రాగకలికఁ వికసించు సుహృత్సుమమ్ము: స్వ
ర్గోపరి నందనమ్ముల మహోజ్జ్వలమై ఘువిడిగ్గి నేటికీ
ప్రాపు పరీమళించిన విభావరి నా హృదిలో దహించెడిఁ !

గుసగుసలాడుకొన్నవి దిగుత్కరపుంగవుగిళ్ల చీకటుల్
ముసరిన గ్రుడ్డి వెల్తురుల మూల్గిన నీడల బిట్టురేగి వే
విసవిససాగి ధూళిపొగ వీథికలంటి వెలుంగువాసి, శో
క సహ విరాగ గీతుల సుఖ శ్రుతితారలు కల్వరించెడిఁ.

• నా గొడవ - కాళోజీ • [49-వ పేజీ తరువాయి]

సమకూర్చినది. వ్యాకరణాము లప్రధానములని ఆయన అందులో నిరూపించి నాడు. దీనిలో ఆయన భావనాశక్తి ఆకాశమంత యెత్తు నందుకొన్నది.

ఇంతవర కేమి చెప్పినాను. నా గొడవనుగూర్చి. 'నా గొడవ' కాళోజీ హృదయ సముద్రములో ఒకబిందువు.' 'నా గొడవ' అనే సముద్రంలో నా యీ వ్యాస మొకబిందువు. కాళోజీ మాటలతో ఈ వ్యాసమును ముగ్గింతును.

"తొలగి త్రోవ విడచ్చు, త్రోసుకొని పోవలయు
బ్రతుకు పోరాటము, పడకు ఆరాటము." ★

వ్యాసము :

భారతీయ భాషలు - హిందీ

— శ్రీ మోటూరి సత్యనారాయణ

భారతదేశంలో ప్రస్తుతం పంచవార్షిక ప్రణాళికా వాతావరణం ఎక్కడ చూసినా కన్పిస్తున్నది. మొదటి ప్రణాళిక బాగా అమలు జరగడంవలన రెండవ ప్రణాళికగూడా రూపొందించబడింది. స్వరాజ్యం లభించిన తరువాత ఈ పది సంవత్సరాలలో భారతదేశం సాధించిన ఘన విజయాలనూ, అభివృద్ధినీచూసి ప్రపంచమే ఆశ్చర్యచకిత మవుతున్నది.

ఇంగ్లీషువారు భారతదేశాన్ని భయంకరమైన పరిస్థితులలో వదలి వెళ్ళి పోయినారు. కూడు గుడ్డ లభించక కొన్ని ప్రాంతాలలో ఆరోజుల్లో అనేక మంది మృత్యుదేవతకు బలిఅయి పోయినారు. గడచిన పదిసంవత్సరాలుగా మనంచేసిన కృషిఫలితంగా ఈనాడు ఆహారసమస్య పరిష్కారమయింది. ఇక గుడ్డలసమస్య పరిష్కారం కావలసి ఉన్నది. అదిగూడా దాదాపు పరిష్కారమయినట్లేనని ఎంచవచ్చును. అన్నవస్త్రాలకుగాను భారతదేశం ఎవరినీ యాచించవలసిన అవసరం లేదని నిస్సంశయంగా చెప్పవచ్చును. గుడ్డలవిషయంలో కొద్దిరోజులలోనే భారతదేశం స్వయంపోషకం కావడమేకాకుండా ఇతరదేశాలకుగూడా ఎగుమతి చేయగలదు.

మొదటి పంచవర్షప్రణాళిక లక్ష్యం కూడుగుడ్డల సమస్యలను పరిష్కరించడంగా ఉండేది. రెండవ ప్రణాళికద్వారా యంత్రసామగ్రిని పెంపొందించి దేశంయొక్క ఐశ్వర్యాన్ని వృద్ధిపొందించడానికి ప్రయత్నం ప్రారంభమయింది.

యంత్రసామగ్రిని వృద్ధిచేయడానికి ఆధారభూతములయిన వస్తువులు ముందుగా ఈదేశంలో తయారుచేయబడగలవు. ఉక్కు, సిమెంటు, కాగితము మొదలగునవి ఈదేశంలో తయారై కొద్ది సంవత్సరాలలో మనదేశం స్వయం పోషకం కాగలదు. యంత్రాలు కేంద్రీకృతంగానూ వికేంద్రీకృతంగానూగూడ ఉండగలవు. యంత్ర పరిశ్రమలు చేతిపరిశ్రమలు రెండూ వ్యాప్తిలో ఉండగలవు యంత్రపరిశ్రమలనుపెద్దఎత్తుననసాగించడానికి విశేషజ్ఞులు ఎంతఅవసరమో, చదువు కొన్నవారుగూడా అంత అవసరము. ఇంగ్లీషువారు భారతదేశాన్ని దరిద్రస్థితిలో శాశ్వకాలం అట్టిపెట్టడానికి ప్రజలను అశిక్షితులుగా అట్టిపెట్టినారు. విధిలేక కొం

మందిని సుశిక్షితులను చేశారు. అదిఅయినా ఇంగ్లీషుద్వారానే. ఇంగ్లీషు మాధ్యమం ద్వారా భారతీయులను సుశిక్షితులను చేయడానికి ఇంగ్లీషువారు విశ్వప్రయత్నం చేశారు. ఇంగ్లీషు విద్యావ్యాప్తికి ఇంగ్లీషు ప్రభుత్వం కోట్లకొలది రూపాయలను ఖర్చుపెట్టింది. వారికి అందులో రెండురకాల ప్రయోజనాలుందేవి. ఇంగ్లీషు భాషా ప్రచారంద్వారా భారతీయ సంస్కృతినీ, ఆలోచనా విధానాలనూ ప్రభావితం చేయడానికి ప్రయత్నించడమేగాక చదువుకొన్నవారిని క్రీస్తుమతంవైపుకు ఆకర్షించడానికిగూడా యత్నం జరిగింది. గడచిన 150 సంవత్సరాలలో లక్షలాది జనులు తమతమ మతాన్ని వదలి క్రీస్తుమతాన్ని స్వీకరించారు. ఇంగ్లీషు భాష ప్రభావం మనమీద ఎంతగా పడిందంటే ఈనాడు మన ఇంగ్లీషుపండితులు ఇంగ్లీషువారు వెళ్ళిపోయినా ఇంగ్లీషును వదలడానికి సిద్ధంగాలేరు. వారికి తమ భాషలయెడ ఏహ్యభావమూ, ఇంగ్లీషుభాషయెడల వ్యామోహమూ ఉన్నట్లు కన్పిస్తున్నది.

స్వరాజ్యం లభించిన తరువాత మనదేశంలో విశ్వవిద్యాలయాలసంఖ్య బాగా పెరిగింది. ప్రస్తుతం మనదేశంలో 33 విశ్వవిద్యాలయాలున్నవి. వానిలో ఈనాటికీ బోధనాభాష ఇంగ్లీషే. మహాత్ముడు స్వభాష, స్వదేశీ, స్వరాజ్యము అనే మూడుమంత్రాలను ఉపదేశించాడు. ఈమూడు మంత్రాలనూ ఆధారంగా చేసుకొని జనశక్తిని జాగృతంచేసి మనల్ని స్వతంత్రులను చేశాడు. రాజకీయంగా మనకు సంపూర్ణ స్వాతంత్ర్యం లభించింది. వస్తువుల ఉత్పాదన దృష్టితోచూస్తే మన స్వదేశీ ఉద్యమంగూడా సఫలమయినట్లే. కాని స్వభాష విషయంలో మన సందేహాలు పూర్ణమైనట్లు కన్పించడంలేదు. ఇదివరలో స్వరాజ్య సమరంలో యోధులుగా పనిచేసిన వారే ఇప్పటికీ రాజ్యాంగయంత్రాన్ని నడిపిస్తున్నారు. వారందరూ ఇంగ్లీషులో— ఇంగ్లీషు విశ్వవిద్యాలయాలలోనూ—కొంతమంది ఇంగ్లీషు దేశంలోనూ సుశిక్షితులైనవారు. తమ జీవితంలో ఒక సాధనాన్నిగా ఉపయోగించిన ఇంగ్లీషును తొందరగా వారు వదలివేయలేక పోతున్నారు. స్వభాష ఉన్నతికి రాకపోవడానికి అది ఒక్కటే కారణంగా కనపడుతున్నది. వారు సంపాదించి యిచ్చిపోయిన స్వాతంత్ర్యాన్ని దేశభాషలద్వారా శిక్షితులయిన వారు నిలబెట్టుకొనగలరనిగూడా వారికి విశ్వాసం కలగడంలేదు. చైనా, రష్యా, జపాన్‌వంటి దేశాలవలె భారతదేశంగూడా భాషవిషయంలో స్వతంత్రంగా ఉండి అభివృద్ధిని సాధించగలదని వారికి ఎందుకు విశ్వాసం కలగడంలేదో అర్థం కావడం దులే.

కోట్లకొలది రూపాయలు ఖర్చుపెట్టినా నిరక్షరాస్యతా నిర్మూలనంలో భారతదేశం చాలా వెనకబడి ఉన్నది. అమెరికా, రష్యా మొదలగు దేశాలలో పరిశ్రమలు అభివృద్ధిలో ఉండడానికి అక్కడి ప్రజలు సుశిక్షితులై ఉండడమే కారణమని అందరూ అంగీకరిస్తున్నారు.

యంత్రయుగంలో—యంత్రగతి రోజురోజుకూ మారిపోతున్న రోజులలో—సంపదను అభివృద్ధి చేయడం కఠినమైన పనికాదు. కార్ఖానాలను స్థాపించి దేశ సంపదను వృద్ధిచేయడానికి మనం ప్రయత్నం చేస్తూనే ఉన్నాము. మన రెండవ ప్రణాళికగూడా పూర్తి అయ్యేనాటికి ప్రపంచంలోని ఇతరదేశాలతో సమానస్థాయికి మనం తప్పక రాగలము. ఈ పనికి విశేషజ్ఞులూ, తెలివిగల కార్మికులూ అవసరము.

విప్లవాత్మకమైన ఎన్ని పనులనో భారతదేశం ఇంతవరకు చేసింది. రాష్ట్ర పునర్నిర్మాణం ఒక మహావిప్లవాత్మకమయిన పని. ఒకప్పుడు మన దేశంలో 600 రాష్ట్రా లుండేవి. మన నాయకులు ఆ సంఖ్యను తగ్గించి 26 చేశారు. తగినంత విచారణ జరిపిన తరువాత మన దేశనాయకులు ఆ సంఖ్యను ఇంకా తగ్గించవలెనని ప్రయత్నించారు. భాషను ఆధారంగా చేసుకొని రాష్ట్ర నిర్మాణం చేయవలెనని అనుకొన్నారు. ఈనాడు భారతదేశం 14 రాజ్యాలుగా విభక్తమయింది. కేంద్ర ప్రభుత్వం వారి అజమాయిషీలో ఈ 14 రాష్ట్రాలూ ఎంతగానో అభివృద్ధిని సాధించగలవు. ఈ 14 రాష్ట్రాలలో ఉత్తర ప్రదేశము, బీహారు, మధ్యప్రదేశము, రాజస్థానము, పంజాబు ఈ ఐదు రాష్ట్రాలూ హిందీ రాష్ట్రాలు. పంజాబులో పంజాబీభాషగూడా ఉంటుంది. కాని అది హిందీకి చాలా దగ్గరగా ఉంటుంది. తెలుగు, తమిళము, కన్నడము, బెంగాలీ, ఒరియా, మళయాళము, అసామీ భాషలకు వేరువేరు రాష్ట్రాలు లభించినవి. బొంబాయి ద్విభాషా రాష్ట్రం. ఆరాష్ట్రంలో మరాఠీ, గుజరాతీ భాషలు రెండూ అమలులో ఉంటవి. బొంబాయిరాష్ట్రం మనకొక గీటురాయిగా నిర్మించబడింది. కొద్దిరోజుల్లో బొంబాయిగూడా రెండుగా విభజన గాక తప్పదు. మన రాష్ట్ర నిర్మాణం భాషా ప్రాతిపదికమీదనే ఏర్పడింది గదా!! ఈ రాష్ట్రాలలో రాజ్యవ్యవహారాలు ప్రాదేశిక భాషలలో జరిగితీరాలి. మన ప్రతినిధులు ఆయా శాసనసభలలో వారివారి భాషలలో మాట్లాడడమూ, ఆయా ప్రాంతీయ భాషలలో రాజ్యాంగవ్యవహారాలు జరగడమూ ప్రారంభమయితే ఇక ఇంగ్లీషుకు స్థానమేముంటుంది? మన రాష్ట్ర నిర్మాణోద్యమం స్వభాష ఉన్నతికి తోడ్పడే ఉద్యమమని తెలుస్తోనే ఉన్నది.

చాలామంది మద్రాసు, బెంగాలు రెండు రాష్ట్రాలూ ఇంగ్లీషు భాషకు పెట్టని కోటలని భ్రమపడుతున్నారు. భారతదేశంలో ఇంగ్లీషు తెలిసినవారు చాలామంది ఉన్నారనిగూడా వారి అభిప్రాయం. 1951 సంవత్సరంలో తయారుచేయబడిన జనాభా లెక్కలను బట్టి చూస్తే మనదేశంలో చదువుకొన్నవారి సంఖ్య 5,92,00,000 అని తేలుతున్నది. వారిలో ఇంగ్లీషు చదువుకొన్న వారు 37,96,000 మాత్రమే. అంటే చదువుకొన్నవారిలో 6.41% మాత్రమే ఇంగ్లీషు తెలిసినవారు. మొత్తం జనాభానుబట్టిచూస్తే ఇంగ్లీషు తెలిసినవారు 1.06% మాత్రమే. మొత్తం జనాభాలో

పట్టిక

రాష్ట్రము	మొత్తం జనసంఖ్య	చదువుకొన్నవారు	జనసంఖ్యలో చదువుకొన్నవారి శాతం	ఇంగ్లీషు చదివినవారు	జనసంఖ్యలో ఇంగ్లీషు చదివినవారి శాతం	మొత్తం చదివినవారిలో ఇంగ్లీషు చదివినవారి శాతం
1. ఉత్తర ప్రదేశం	6,32,15,742	68,25,072	10.79	5,18,326	0.82	7.59
2. బీహారు	3,89,30,000	47,49,460	12.20	2,56,938	0.66	5.35
3. మధ్యప్రదేశం	2,60,60,000	29,94,762	11.49	1,94,678	0.77	6.67
4. పంజాబు	1,61,34,890	24,57,496	15.38	3,62,877	2.25	14.75
5. రాజస్థానము	1,59,84,169	14,24,903	8.94	86,571	0.54	6.06
6. బొంబాయి	4,77,50,257	98,95,884	20.70	4,54,707	0.95	4.50
7. కేరళము	1,35,50,425	50,71,337	37.43	2,01,253	1.49	3.97
8. మైసూరు	1,89,59,906	39,42,216	20.75	2,39,016	1.26	6.06
9. ఆంధ్రప్రదేశము	3,22,08,801	41,78,084	12.98	2,27,671	0.71	5.45
0. మద్రాసు	3,00,00,849	65,55,839	21.85	3,36,525	1.12	5.13
1. పశ్చిమ బెంగాలు	2,61,06,255	62,59,971	24.10	6,04,111	2.31	9.57
2. ఒరిస్సా	1,46,45,946	23,13,431	15.79	63,178	0.43	2.73
3. అస్సాము	90,43,707	16,33,753	18·15	73,496	0.81	4.49
4. ఢిల్లీ	17,44,072	6,69,073	39.37	1,62,678	9.32	24.30

గమనిక : 1. పై అంకెలు లక్షల వరకు సరియైనవి.

2. కాశ్మీరము, హిమాచల ప్రదేశము, మణిపూర్, త్రిపుర అంకెలు దీనిలో లేవు.

అక్షరాస్యులు 16% మాత్రమే. రాష్ట్రపునర్నిర్మాణానంతరం మన 14 రాష్ట్రాలలో జనసంఖ్య ఎంత ఉంటుంది, అక్షరాస్యులు ఎంతమంది. వారిలో ఇంగ్లీషు తెలిసినవారు ఎంతమంది ఉంటారు అనే విషయాలు ఈ ప్రక్క పేజీలోని పట్టికను చూస్తే తేలికగా బోధపడుతుంది.

ఇంగ్లీషు ద్వారా ప్రజలకు విద్య నేర్పించే ప్రయత్నం ఏ విధంగా విఫలమయిందో పై అంకెలనుబట్టి స్పష్టంగా తెలియగలదు. ఈ దేశంలో ఈ మాత్రమైనా ఇంగ్లీషుతెలిసినవా రున్నారంటే దానికి ఇంగ్లీషువారు కారణం గాని, ఇంగ్లీషు కాదు. ప్రస్తుతం ఇంగ్లీషువారు వెళ్ళిపోయినారు. ఇంగ్లీషు యెడల మనకుగల వ్యామోహంగూడా తగ్గిపోతున్నది. మద్రాసు, కలకత్తా లాంటి పట్టణాలలో ఇంగ్లీషు ఉపన్యాసాలు చాలావరకు తగ్గిపోయినవి.

మనదేశంలో వైజ్ఞానికోన్నతికి ఇంగ్లీషు అవసరమని చాలామంది పెద్దలు వాదిస్తున్నారు. విజ్ఞానశాస్త్రవేత్తలు మనదేశంలో ప్రస్తుతం ఎంతమంది ఉన్నారు? ఒక లక్షమంది ఉండవచ్చును. ఒక లక్షమందిని పది లక్షల మందినిగా మార్చవలెనంటే స్వభాషలను సాధనాలుగా స్వీకరించడం చాలా అవసరం. కొంతమంది ప్రత్యేకించి ఇంగ్లీషును నేర్చుకొనవచ్చును.

రెండవ పంచవర్ష ప్రణాళికలో ప్రయోజనవిద్యకై చాలా ధనం వెచ్చించబడగలదు. 1960 నాటికి 14సం॥ రాలు వయస్సుగల వారందరికీ ఉచితంగా విద్యాబోధన జరగాలి. ప్రాదేశిక భాషలు హైస్కూలువరకు మాధ్యమంగా ఉండనే ఉన్నవి. కొంతమంది వేళ్లమీద లెక్కించవలసినవారుచేసే హఠం వలన విశ్వవిద్యాలయాలలో ఇంగ్లీషుకు ప్రాముఖ్యత తగ్గడంలేదు. విశ్వవిద్యాలయాలలో ప్రాదేశిక భాషలూ, హిందీ బోధనా భాషలుగా ఏర్పడక తప్పదు.

ప్రజాస్వామ్య విధానంలోనూ, నియంతృత్వవిధానంలోనూ ఉన్న మార్పును ప్రజలు గుర్తిస్తూనే ఉన్నారు. మొన్నమొన్నటి వరకు ప్రభుత్వాధినేతల భాషలలో వ్యవహారాలు జరిగినవి. ఇక ఆ భాషలు వ్యాప్తిలో ఉండనేరవు. ప్రజాస్వామ్య విధానంలో ప్రజల భాషలకు ప్రాముఖ్యత ఏర్పడి తీరాలి. ప్రస్తుతం గుమాస్తాగిరీని సంపాదించడానికి ఎక్కువమంది కళాశాలల్లో విద్యాభ్యాసం చేస్తున్నారు. ఇక ముందుముందు రాజ్య వ్యవహార భాషను బట్టి విశ్వవిద్యాలయాల భాష గూడా మారక తప్పదు. ప్రస్తుతం మనదేశంలో ఉన్న విశ్వవిద్యాలయాలు ప్రజల భాషలను మాధ్యమంగా అంగీకరించి తీరుతవి. ప్రాదేశిక భాషలు, సార్వదేశిక భాష హిందీ అభివృద్ధిలోనికి వచ్చి తీరుతవి. అట్టి స్థితిలో ఇంగ్లీషుకు ఇప్పుడున్న సామ్రాజ్యం ఇంకా ఉంటుందా ? అది సంభవమా ? ప్రస్తుతమున్న స్థానంలో నుండి ఇంగ్లీషును తొలగించకపోతే ప్రాంతీయ భాషలకు, సార్వదేశిక భాషకు తగిన స్థానం లభించదు. ✱

పుస్తక పరిచయము:

మానవ దర్శనము

రచయిత: *ధనకుధరం వరదాచార్యులు*
వెల - ముప్పావలా

ప్రతులకు: *శ్రీ వైద్య విద్యా సంస్థానము*
ఆలపాడు, గుంటూరు జిల్లా.

'పాశ్చాత్యులు ప్రవేశించిన అనంతరము మన సంస్కృతి మర్యాదలు ఒకింతగా మరుగుపడినవైనను, నేటి ఈ అస్వతంత్ర భారతమున వానిని మరల సుప్రకాశితములను జేసి, లోక కల్యాణము సంపాదించుటకు తగిన సమయము సంప్రాప్తమయినది' అని ప్రకాశకులన్నది నిజం. ఈ సమయము వృథాకాకుండా ప్రకాశకులు మన సంస్కృతి మర్యాదలను తెలిపే కొన్ని పుస్తకాలను వరుసగా ప్రకటించ బూనటం ముదావహం. వాటిలో ఇది మొదటిది. మన పూర్వ విజ్ఞాన సంపద తెలియని కొందరు దుర్మోహాల్లో పడుతున్నప్పుడు ఇట్లాంటివి అవసరం. దీనిలో స్వర్గ నరక పరిస్థితి- మన ఆశయాలు మొదలైనవి తార్కికంగా రచయిత చర్చించినారు. భాష చాలా సులభగ్రాహ్యంగా ఉన్నందుకు రచయితకు ధన్యవాదాలు.

'అభినవ'

శ్రీ జానకీజాని శతకము

రచయిత: మైలవరపు సూర్యనారాయణమూర్తి
వెల పావలా

ప్రతులకు: మైలవరపు సూర్యనారాయణమూర్తి,
కృష్ణపాలెం, దేవరపల్లి పోష్టు,
తూర్పుగోదావరి జిల్లా.

శతక రచన తెలుగులో ప్రత్యేకమయినది. ఆత్మ నివేదనకు వీటిలో దప్ప మరోచోట అంతగా వీలుపడదు. మనకు శతకవాఙ్మయం పురాతనమయిందీ - ఉత్తమమయిందీ చాలా ఉన్నది. ఆధునికంగా శతకాలు తక్కువే అయినా 'మా స్వామి' 'మృత్యుంజయ శతకం' లాంటివి ఉత్తమస్థాయికి వచ్చినవి. వాటిలో చేరిందే ఈ శతకము.

ఈ శతకంలో ఏక ప్రాసగా నూటపది పద్యాలు సాగినవి. రచయితకు శతక రచన అవలీలగా సాగింది. సుకుమార భావాన్ని చెప్పే ఉత్పలాన్నే రచయిత గ్రహించటం ముఖ్యంగా గమనించదగింది. భావంకోసం ఎక్కడా కుంటుబాటు లేకపోవడంవల్ల సాఫీ అయిన నడక పర్పడింది. మచ్చుకు ఒక పద్యాన్ని చూడండి.

మానగ నా జరామృతుల మానుపు మం దమృతంబు గల్గుచో
గాని- భవంబు మానుపు నొకానొక మందును గాన మెందునన్
మానిత రామనామ మది మానిన- వేరొక డన్న- జానకీ
జానికి రామచంద్ర మహిజానికి సాటి విభుండు లేడిలన్.

'అభినవ'

1. కృతులు - గేయములు
2. కోకిల

రచయిత :
శంకరం రామారావుగారు
మొదటిది 1-0-0, రెండవది 1-8-0.

ప్రతులకు :
శంకరం రామారావుగారు,
గీతాభవనము, ఏలూరు.

ఇవి రచించినవారు డాక్టరు శంకర రామారావుగారు. వీరిలో పటిష్ఠత లేకున్నా ఔత్సుక్యం బాగా కనిపిస్తున్నది. మొదటి పుస్తకంలో రాగాల నిచ్చి కృతులను, కొన్ని గేయాలను వ్రాశారు. కోకిల అప్పుడప్పుడు వ్రాసిన పద్యాల సంపుటి. దీనిలో జెండాను గూర్చిన పద్యాల దగ్గరనుండి అభినందన పద్యాల వరకూ ఉన్నాయి. గణ నిబంధనమే బాగా కానుపిస్తుంది. స్తోత్రాదులూ ఆధ్యాత్మికాలూ అయిన కృతుల్లాగానే కోకిలనురాస్తే ఇంకా సాఫీగా చేయి తిరిగేది. కోకిలను గూర్చిన పద్యాలు దీనిలో చాలా ఉన్నాయి. అందుకని పుస్తకానికా పేరు. అక్కడక్కడ నిర్వేదం కూడా చూపినారు. మచ్చుకు

ఎందుకు పుట్టినామొ ? మరి ఎందుల కిందు వసించుచుంటిమో?
ఎందుల కేగువారమొ ? ఇకెన్నటికీ నటనమ్ము పిడి ఈ
బొందెకు స్వస్తి చెప్పుదుమొ ? పుక్కిట బట్టిన నీళ్ళబోలు నీ
సందడి జీవితమ్మునకు సాకు లనేకము లేది సత్యమో ?

'అభినవ'

ఆంధ్రవాణి

(పెద్దల విద్యావిషయక సచిత్ర మాసపత్రిక)

ప్రచురితం :
ఆంధ్ర భాషా ప్రచారసమితి
సం. ర చందా రూ. 6-0-0

చిరునామా :
కోయిలకుంట్ల, కర్నూలు జిల్లా
విడిప్రతి 0-8-0

మనకు స్వాతంత్ర్యం సిద్ధించి గతాబ్దం కావస్తుంది. ఐనా, ఇంకా పార తంత్ర్యంలో ఉన్నప్పటి వాసనలు మనల్ని పూర్తిగా వదలలేదు; ఇందుకు ప్రబల సాక్ష్యం ఈ సంచిక (ఏప్రిల్ 56) లో ప్రచురితమైన శ్రీ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారి సందేశం. మన దేశంలో చదువుకున్నవాళ్ళ సంఖ్య ఎంత స్వల్పంగా ఉందో అందులో విశదీకరింపబడింది.

ఈ మధ్య వయోజనులకు విద్యా సౌకర్యము లచటచట కల్పింపబడు తున్నాయి. ఈ సౌకర్యములకు ప్రాతినిధ్యం ప్రజా సంస్థలు వహించడంకంటే మంచి మార్గం మరొకటి లేదు. ఈ విద్య ద్వారా వయోజనులను మనం సాహితీ వేత్తలుగా, కవీంద్రులుగా మార్చనవసరం లేదు. వారికి వ్రాయనూ, చదవనూ నేర్పితే చాలు. దినపత్రిక చదవగలిగి అందులోని విషయాలను గ్రహించగలిగితే చాలు. శ్రీ శంకరానందజీ ఈ పత్రికకు పంపిన సందేశంలో ఉన్నట్లు మన దేశంలో మరుగుదొడ్లపైన స్త్రీ, పురుషుల బొమ్మలు వేయవలసిన అగత్యం ఏనాడు లేకుండా పోతుందో, ఆనాడే వాస్తవంగా మనదేశం అఖిల ప్రపంచానికి మకుటంగా రాణించ గల్గుతుంది.

ముక్కోటి ఆంధ్రుల ఏకైక లక్ష్యం 'విశాలాంధ్ర' ఏర్పడిన తరువాత నిరక్షరాస్యులలో ఆంధ్ర భాషా ప్రచారాన్ని సర్వతోముఖంగా సాగించే ఆశ యంతో 'ఆంధ్ర భాషా ప్రచారసమితి' స్థాపించబడింది. ఆ సమితి యాజమాన్య మునవే 'ఆంధ్రవాణి' ని ప్రచురిస్తున్నారు. ఇందులో వయోజనులకు అవసర మైన విద్యతో బాటు ప్రాపంచిక విషయాలూ, స్వదేశ రాజ్యాంగం, విశ్వనేతల ప్రవచనాలూ, పశుచికిత్స, పాకశాస్త్రం ఇత్యాదులు అత్యవసరమైన విషయాలు ఉంటాయి. ఈ విషయములన్నియు వయోజనులకు చదవటానికి వీలయ్యే తేలిక భాషలో, పెద్ద అచ్చులో ఉండడం ముదావహమైన విషయం. సర్వేపల్లి, మున్షీ, రాజేంద్ర ప్రసాద్, శ్రీరాం మొదలగు ప్రముఖుల సందేశాలతో సంచిక

సర్వాంగ సౌందర్యాన్ని సంతరించుకొన్నవి. మన రాష్ట్రంలోని మంత్రుల పరిచయాలూ, ప్రాథమిక వయోజనులకు కూడా చదువుకోడానికి సంయుక్తాక్షరాల స్పర్శలేకుండా వ్రాసిన కొన్ని సంగతులూ ఎంతయినా ప్రయోజనకారిగా ఉన్నాయి. వయోజన విద్యకొఱకు మన రాష్ట్రానికి 'ఆంధ్రవాణి' లాంటి పత్రికలు ఇంకా ఎన్ని వెలువడినా తక్కువే!

అయితే, ఇందులో కొన్ని లోపాలు కూడా ఉన్నాయి. అవి పత్రిక యొక్క లక్ష్యసిద్ధికి ప్రతిబంధకాలని అనలేను. ఐనా కొంచం సవరించుకుంటే మంచిది. పార్లమెంటు, అసెంబ్లీహాలు అనడంకంటే కేంద్ర శాసనసభ, రాష్ట్రశాసనసభ అంటే మంచిది. ప్రో. వ. సీతారామయ్యగారి సందేశాన్ని అచ్చులో వేసి ఉంటే వయోజనులకు చదువుటకు వీలుగా ఉండేది. వారు వ్రాసినది వ్రాసినట్లుగా బ్లాక్ తీయించడం కేవలం డబ్బు వ్యయం తప్పితే మరొకటి కాదు. 'వయోజన విద్య' పత్రికలో గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారు వచన రూపంలో వ్రాసిన బోధనా పద్ధతి చాలును. కాని కే. సుబ్బారావుగారు వ్రాసిన బోధనా క్రమమును తెలిపే పాట ఎందుకుపకరిస్తుందో తెలీదు.

మొత్తం మీద 'ఆంధ్రవాణి' వెలువడడం శుభంకరం. ఈ సంచికను చూసిన సంతోషంలో ఉప్పొంగిపోయాను. అంచేత

"చదువని వాడజ్ఞుండగు
చదివిన సదసద్వివేక చతురత గలుగున్
చదువగ వలయును జనులకు"—

అని వయోజనులకు హెచ్చరికను చేస్తూ ఇలాంటి భారాన్ని నిర్వహించడానికి పూనుకున్న గాడిచర్ల వారి ముఖంగా ఉన్న కార్యనిర్వాహకవర్గాన్ని అభినందిస్తున్నాను.

వల్లపురెడ్డి

ఆంధ్రపురాణము

రచన : శ్రీమధునాపంతుల సత్యనారాయణశాస్త్రి

ప్రతులకు : శ్రీ మధునాపంతుల సూరయశాస్త్రి, పల్లిపాలెం (వయా) యానాం

వెల : మూడు రూపాయలు

చారిత్రక కావ్యము లాంధ్రమున చాల తక్కువ. రంగరాయచరిత్రము, రాజప్రతాపసింహ చరిత్రము, శివభారతము, మొదలయినవి ఇతఃపూర్వ

మున్న ఆజాతి గ్రంథములు. ఈ యాంధ్రపురాణ మాజాతికి చెందిన నవ్య కావ్యము. చారిత్రక కావ్యకర్తకు కథమీద నధికారముండదు. ఉన్నకథ ననుసరింపవలయును. అనుసరించుచు కవిత్వము వ్రాయవలయును. ఇది కత్తివాదర మీద నడచుటవంటిది. ఆంధ్రజాతి చరిత్రము శ్రీ సత్యనారాయణశాస్త్రిగారి ముఖమున వెలికివచ్చి కావ్యముగా రూపుదిద్దుకొన్నది. ఉదయ-సాతవాహన-చాళుక్య- కాకతీయ పర్వ చతుష్టయము గలిగిన ఆదిఖండము మాత్రమే ప్రస్తుత కావ్యము.

కథ నిర్వహింపబడి కావ్యమగును. ఔచితీజ్ఞాన పర్యాప్తమైన ప్రతిభ యున్నగాని నిర్వహణము శక్తిమంతమును - రక్తిమంతమును గాదు. ఆంధ్ర పురాణకర్త కట్టి ప్రతిభయున్నది.

ఉదయపర్వమున వేద హరిశ్చంద్రుని కథయున్నది. పుత్రవ్యామోహము, ప్రతిజ్ఞా పాలనము, ఈరెండు విషయములమధ్య నూయలలూగిన జీవితము వానిది. ఇంద్రుడు ప్రతిజ్ఞాపాలన విషయమున హరిశ్చంద్రుని నొక్కుట, పుత్రగత వ్యామోహ మందుకు హరిశ్చంద్రుని మొగ్గనీయకుండుట ఆ కథలోని చమత్కారము. ప్రతిజ్ఞాపాలనముకంటె పుత్రగత వ్యామోహము బలీయము. హరిశ్చంద్రు డాడినమాట తప్పడు. ఐనను పుత్రమోహ ముండనేయున్నది. ఇంద్రు డైదారుసార్లు వచ్చి బలవంత పెట్టినాడు. కడకు హరిశ్చంద్రుడు గుండె రాయిచేసికొని ఇంద్రునితో ననినాడు.

"అమృతసఖమగు నీ యంతరంగమునకు
నప్పువడినాడఁ; బలుసార్లు త్రిప్పినాఁడ;
నిదియు నాలోని తీపిగా నెంచి సైఁచి
యందుకొమ్ము మదన్వవాయాంకురమ్ము"

ఇట్లు వ్రాయుట కథాగతమగు చమత్కారమును పరాకాష్ఠలో చూపుట. చివరి పాదమే పరమౌచిత్య నిరూపకము. హరిశ్చంద్రుని మనస్సును చూపుట అందలి విశేషము.

సాతవాహన పర్వమున హాలనేత చరితము ప్రాధాన్యము వహించినది. హాలునకు ప్రాకృతముపై మక్కువ. వాని దేవేరి లీలావతికి దేవభారతిపై యాదరణ. రాజును గూడ తనయట్లు చేసికొనవలయు నన్నదామె యత్నము. ఆ దంపతులలోని భాషావిషయకమైన భావఘర్షణ మా కథ కాయువు. రాజు

దేవభారతి వైపు మొగ్గుట కొక ఘట్టము పూర్వమున్న కథలో నున్నది. "రాజన్ మాం మోదకైస్తాడయ" ఇది కాదని పురాణకర్త కొలువున శర్వవర్మ గుణాఢ్యులకు వాదములు పెంచి రాణిచేత శర్వవర్మను సమర్థింపించి "ఇంత కున్న భాషాభిజ్ఞతంబట్టికదా రసజ్ఞత" యని నర్మగర్భముగా రాజు నుద్దేశించి యామెచే ననిపించి అటు తరువాత రాజు సంస్కృతము నేర్చుకొనుట కుద్యమించినాడని వ్రాయుట యుచితకథా గ్రథన కుశలతను నిరూపించుచున్నది. మోదకశబ్ద మర్థము కాలేదన్న పూర్వకథకంటె కావ్యతా గౌరవము నినుమడింపజేయు నీమార్పు శ్రేష్ఠము. సంస్కృత భాషాభిజ్ఞత యేర్పడిన తరువాత రాజులో చాలా మార్పులు వచ్చినవి. రాణి సంతోషించినది. 'ముసలి చ్యవనుని జవ్వనపుంబెడంగు గని మురిసిపోవునాటి సుకన్య యయ్యె' అని కవి చెప్పినాడు. భారతేతిహాసమునందలి కథను ప్రసన్నము చేసికొని లోనారసి చెప్పినమాట యిది. కవి యెంత విమర్శనా స్ఫూర్తి కలవాడైన యంతగా కవిత్వ ముదాత్తత నందుకొనును. రాజు గుణాఢ్యుని నిరాకరించినాడు. అత డడవులం బట్టినాడు. గుణాఢ్య విరచిత బృహత్కథను శిష్యులు రాజునకు చూపింపగా 'చెదపుర్వుల కిందు తిండిగ' నని తిరస్కరించినాడు. 'భాషా బహిర్ద్వేషమ్ము యాలోచించి తిరస్కరించునె గుణాఢ్య గ్రంథము' అని జ్వలనాంకితము చేయుట కుద్యమించినాడు గుణాఢ్యుడు. 'గుణాఢ్య గ్రంథ' మనుట గమనింప దగినది. కవిదైన ఆత్మ విశ్వాసము రాజు మోహము వారించి 'బృహత్కథా కావ్యము నకుఁ గేలుగవ దోయిలించి' నాడట. ఇది మరల రాజులో వచ్చిన పరిణామము. హాలుని జీవితమున నేర్పడిన నిమ్నోన్నతములను కవి చక్కగా చిత్రించినాడు.

చాళుక్య పర్వమున రాజరాజు ముఖ్యుడు. అతనిని చుట్టుకొని నన్నయ నారాయణ భట్టులు, ఆంధ్ర భారత మిత్యాదు లుండును. ఆంధ్రులకు ప్రజ్ఞాభైక్షము పంచినది రాజరాజు. రాజు నన్నయను భారతరచన చేయవలసినదిగా అభ్యర్థించుట, నన్నయ పూని నిర్వహించుచు పరమపదించుట, రాజరాజు నిర్వేదము ఇవన్నియు రసశ్రీ మహితములుగా చేసినాడు పురాణకర్త. నన్నయ పరమపదించినాడని చెప్పలేక చెప్పుట కిష్టములేక 'వన పర్వమునఁ గొంత కొరవపడిన రచనకడనుండె నపుడు ఘోరకలి పండె'... భాషాగర్భంబునఁ జిచ్చునింపి కవిపథంబెల్ల కంపింపగా నాగెన్ గంటము, కంటనీరిడె చళుక్యశ్రీ' అని చెప్పినాడు. గంట మాగినదట, గంటమునకు నన్నయకు తాదాత్మ్యము చెప్పి అమంగళము వాకొనకుండ తప్పించుకొనినాడు కవి.

కాకతీయ పర్వము వీరరస పరిప్లుతము. రుద్రమదేవీ ప్రతాపరుద్రు లిరువురును వీర రసావతారమూర్తులు. యాదవరాజు, మహాదేవుడు, ఆమెదానికి సామంతము నెరపుట కంగీకరింపక యుద్ధమునకు సిద్ధపడి ముందు రాయబారి నంపినాడు. రాయబారి చెప్పిన విషయము రుద్రమదేవి విన్నది.

'అంతట నాంధ్రరాజ్ఞి వదనాబ్జము గ్రమ్మింగిన కెంపునవ్వు క
ల్పాంత నటద్ఘనాఘన విహార తటిల్లతికా సహస్ర వి
క్రాంతికి స్వాగతంబిడెఁ జకచ్చకదీప్తుల విచ్చుగత్తులన్
సంతన కట్టి రాజ పరిషత్తున కబ్బురపాటు గొల్పుచున్.'

ఇది యామె యప్పటిస్థితి. యుద్ధవీరమును స్థాయిలో చూపుటయది. యుద్ధముచేసి విజయము చేకొనినది. తనవంశము నిలుపుటకు పుత్రసంతులేదని పడిన యావేదన. ముమ్మడాంబా దంపతుల కొక మగకాయ కావలయునని యామెచేసిన యత్నములను నిర్వహించు సందర్భమున స్త్రీ హృదయపు లోతుల నరసి మానసిక వృత్తులను వివరింపవలయును రుద్రమ నొకచో నర్ధనారీశుగా కూడ కవి చూపినాడు. అందు వలన పుంస్త్వ స్త్రీత్వములు రెండును నుచిత స్థలముల నుదాత్తముగా చిత్రింపవలయును. పురాణకర్త వీరప్రధానమైన పుంస్త్వ గుణమును పరాకాష్ఠలో చూపినాడుగాని ఆర్ద్రప్రధానమయిన స్త్రీ భావ ప్రపంచన మట్లు చేయలేదు. చేసియుండిన బాగుండెడిది. ప్రతాపరుద్రుని యువంతమంతయు నుదాత్తముగా చిత్రింపబడినది. సింహాసన మధిరోహించినది మొదలు మహమ్మదీయులతో పోరి చివరకు వారిచేత జిక్కి ఢిల్లీ నగరమునకు గొంపోబడుచు మార్గమధ్యమున జీవయాత్ర చాలించి శివునిలో నైక్యమగువరకును వానిచరిత్ర సముచితముగా నిర్వహింపబడినది.

కథాకథనమునను నిర్వహణమునను, శిల్పప్రదర్శనమునను శ్రీ శాస్త్రి గారు నన్నయ తిక్కనాది కవుల మార్గముల యథేచ్ఛముగా పోగలశక్తి గలవారు. తిక్కన నవ్వుల శిల్పమొకదానిని ఈయన యనుసరించెను. 1941 ఫిబ్రవరి భారతిలో శ్రీ ఆంధ్ర శేషగిరిరావుగారు తిక్కనవాడిన 32 రకముల నవ్వులను సోపపత్తికముగా చూపి యున్నారు. పురాణకర్త 7 రకముల నవ్వులను వాడెను. (1) దయార్ద్రమయిన దరహాసము. (2) కోలనవ్వు. (3) నవ్వుగానినవ్వు. (4) చిరునవ్వు. (5) వంకరనవ్వు. (6) కెంపునవ్వు. (7) వేడినవ్వు. ఇందు మూడునాలుగు నవ్వులు తిక్కనవాడినవే. ఆరవది "ఎఱ్ఱనవ్వు" అను తిక్కన నవ్వు మార్చి చెప్పబడినది. మిగిలినవి శాస్త్రిగారి

ప్రజ్ఞాజన్యములు. ఇవన్నియు యౌచిత్యమును గర్భము నందిపుచ్చుకొనిన మూగనోము - పిక్క వేయు - ఉద్యాపనము - భరతవాక్యము - సుతిమించ ఆరంభ శూరత - సిద్ధాన్నము - తెలుగుమీలు - ఇత్యాది నుడికారము లీకా- మున చాలగలవు. ఏమి వ్రాసినను కనులకు బొమ్మ కట్టిచూపు నేర్పు గ్రంథమున ప్రదర్శింపబడినది. ఇంతకు పూర్వమే 'ఆంధ్ర రచయితలు' అ నవ్యాంధ్ర రచయితల చరిత్ర వ్రాసి ఆంధ్రలోకమునకు సుపరిచితులై శ్రీ మధునాపంతుల సత్యనారాయణ శాస్త్రిగారిట్టి చారిత్రక కావ్యరచన పూనుకొనుట ముదావహము. త్వరలో ఆంధ్ర పురాణ ద్వితీయ ఖండము వె రావలయునని యున్నది. శ్రీ శాస్త్రిగారది కూడ రచించి - ఆంధ్రులకు స్వ చరిత్రనే కావ్యముగా అందిచ్చి - చారిత్రక కావ్య రచనాధ్వమును సువిస్తర- చేయగలరని యాశించుచున్నాము.

క్షేమేంద్ర.





దీపలక్ష్మి - వరంగల్లు

Edited, Printed and Published by V. Anjaneya Sharma, 327 Residency Road, Hyderabad-Dn. & Printed at Ajanta Printers, Mahakali St., Secunderabad.